303096

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అంధ్ర సచిత్ర వారపత్రిక
కార్టూన్లతో, వ్యంగ్యచిత్రాలతో రాజకీయ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం మీ పత్రిక చదువుచున్నారా?

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 23

విజయవాడ మంగళవారం 23—4—1968 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 12 పైసలు

అందమునకు. నాణ్యతకు.
సింగార్ నగల నే. వాడండి!
కేటలాగు ఉచితం.
సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రిజిస్టర్డు)
H.O. మచిలీపట్నం (A.P.)



వ్యవసాయాభివృద్ధి అవరోధానికి కొన్ని ప్రభుత్వవర్గాలే కారణం

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

రైతుకు ప్రోత్సాహకరమైన ధరలు లేనిదే అధికోత్పత్తి సాధ్యంకాదని స్పష్టీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 22: ప్రభుత్వాలలో కొన్ని వర్గాలవారు వ్యవసాయాభివృద్ధిని అపిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు ఫిర్యాదు చేశారు.

ఉత్పత్తిని అభివృద్ధి పరచడానికి రైతుకు ప్రోత్సాహకరమైన ధర ఇవ్వడం అత్యంతావశ్యకమని కూడా శ్రీ తిమ్మారెడ్డి నేడు ఇక్కడ మూసెంగిజల పరిశోధనకు సంబంధించిన మొదటి వర్క్‌షాప్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ తెల్పారు.

"ప్రభుత్వాలలోని కొన్ని వర్గాలవారు వ్యవసాయాభివృద్ధిని అపిచేస్తున్నారు. వ్యవసాయ సమస్యలను గూర్చిగాని, వ్యవసాయాన్ని గూర్చిగాని వారికి ఏమీ తెలియదు. ధరల పెరుగుదలను అరికట్టడమే వారి అభిమతంకాని, దాని వల్ల రైతుల ఉత్సాహం సన్గిల్లుతోందన్న విషయాన్ని వారు గుర్తుకున్నారు. ఉత్పత్తిని తెచ్చితీస్తున్నారు గనుక, వారిని 'చేతకాలేదు'నని నేను ఆరోపిస్తున్నాను అని కూడా ఆయన అన్నారు.

రైతులు మేల్కొని తమ శ్రేయస్సును కాపాడుకోవాలి, రాజకీయ వాదులు రైతును నిర్లక్ష్యం చేస్తున్నారని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. "రైతు మేల్కొని మాట్లాడ నట్లయితే, అతనిని నిరాశించగలిగేవారు ఉండరు"నికూడా ఆయన అన్నారు.

వ్యవసాయంతో సంబంధంలేనివారు, వ్యవసాయరంగంలో మితిమించి జోక్యం కల్పించుకుంటున్నారని, అవసరంతో నిమిత్తంలేని అనవసరమైన సిద్ధాంతం సరిజ్ఞానాన్ని వారు లభించేస్తున్నారని, వ్యవసాయానికి పట్టిన దుర్గతి ఇది అని కూడా శ్రీ రెడ్డి అన్నారు.

ఈ పర్యవసానం మూడురోజులపాటు కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వి.సి. డా. టి. ఆర్. మెహతా అధ్యక్షత వహిస్తున్నారు.

ఠాకర్ రాజీనామా ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: కేంద్రపాలిత ప్రదేశాల సంఘ అధ్యక్షపదవికి శ్రీ ఎం. వి. ఠాకర్ సల్లిన రాజీనామాను కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ఆమోదించారు.

ప్రొ. ఠాకర్ ఈ మధ్యనే మంత్రిని కలుసుకోవలసివున్నది. కాని ఈ సమావేశ కార్యక్రమం రద్దయింది.

శ్రీమతి గాంధీతో సమావేశం

కొసిగిన్ ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 22 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో తమ సమావేశం ఉల్లాసకరంగా జరిగిందని సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కొసిగిన్ నిన్న రాత్రి న్యూఢిల్లీ మంత్రి ఇక్కడికి వచ్చినప్పుడు పేర్కొన్నారు.

నుస్సుకుహ్ విమానాశ్రయంలో భారత రాయబారి శ్రీ కేవల్‌సింగ్‌తో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు. పెక్కుమంది సోవియట్ అధికారులు, పాత్రికేయులు, బ్యూరో సభ్యులు, జనరల్స్ శ్రీ కొసిగిన్‌కు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

ఢిల్లీ సందర్శన, రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలతో సమావేశం తమకెంతో ఉల్లాసం కలిగించినవని శ్రీ కొసిగిన్ తెలిపారు.

శ్రీ కొసిగిన్, పాకిస్తాన్ దౌత్య వ్యవహర్త శ్రీ అబ్బాస్‌తోకూడా మాట్లాడారు.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ఉపప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ జమ్ములో రెండు రోజులుండి ఈ ఉదయం ఢిల్లీకితిరిగి వచ్చారు.

జాతీయకరణకు వ్యతిరేకిని కాను

మొరార్జీ ప్రకటన: కార్యక్రమాలఅమలులో జాప్యానికి పరిపాలనా ఇబ్బందులే కారణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 :

జాతీయకరణ లో ప్రభుత్వరంగం అభివృద్ధి వంటి తీవ్రమైన ఆర్థిక కార్యక్రమాల అమలుకు తాను వ్యతిరేకినన్న అభిప్రాయాలను ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు గట్టిగా ఖండించారు.

ఈ విధంగా ప్రభుత్వంలో వారిని వ్యక్తిగతంగా పేర్కొని చెప్పడానికి కొందరు చేస్తున్న ప్రయత్నాలు పార్టీకి హాని కలిగిస్తాయని నాయకత్వం విషయంలో చిత్తశుద్ధి పట్ల ప్రజల మనస్సులలో అనుమానాలు రేకెత్తుతాయని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో రాజకీయ పరిస్థితిపై చర్చకు శ్రీ మొరార్జీదేశాయ్ సమాధానమిస్తూ పార్టీలోని యువతరం వారిని ఉద్దేశించి పై వ్యాఖ్యానాలు చేశారు.

సంయుక్త బొంబాయి రాష్ట్రంముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను మొదటరోజు నవాణ జాతీయానికి చారిత్ర తీసుకున్నానని, ఆ తర్వాత ఒక ప్రయోజన సంస్థ నిర్వహిస్తున్న విద్యుచ్ఛక్తి సంపదేనే కూడా స్వాధీనం చేసుకోవాలని తాను వాంఛించినప్పుడు, దానికి అంత ప్రాధాన్యత లేదన్న కారణంగా ప్రణాళిక సంఘం అందుకు వ్యతిరేకించిందని ఆయన చెప్పారు.

బ్యాంకులపై సమాజం అందుపునుగురించి శ్రీ దేశాయ్ ప్రస్తావిస్తూ, వాటిని జాతీయం చేయనందుకు తనను విమర్శించడం పట్ల ఆశ్చర్యం తెలిబుచ్చారు. ఈ అంశంపై అఖిల భారత కాంగ్రెస్ సంఘం చేసిన తీర్మానం సమాజం అదుపును గురించి స్పష్టమే ప్రస్తావించింది కాని జాతీయ కరణ గురించి కాదని ఆయన అన్నారు.

పరిపాలనా సంబంధమైన ఇబ్బందుల కారణంగా, పార్టీ ఆర్థిక కార్యక్రమాలు ప్రభుత్వం అమలు జరపడంలో ఆలస్యం కావడం అనివార్యమని, దీనిని నాయకత్వం అసక్తి చూపడం లేదని భావించరాదని శ్రీ దేశాయ్ చెప్పారు.

కాంగ్రెస్ పునరుజ్జీవనానికి మంచి ఆర్థిక కార్యక్రమం ఒక్కటే చాలదని, అన్ని స్థాయిలలో వర్గతత్వం, ముఠాతత్వం పోవాలన్నది తన అభిప్రాయమన్నారు.

—:o:—

భూటాన్ సిక్కిం లో ప్రధాని పర్యటన

మే 3 నుంచి నాలుగు రోజులు

గాంగ్‌టక్, ఏప్రిల్ 22: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మే 3వ తేదీ నుంచినాలుగు రోజులపాటు భూటాన్, సిక్కింలలో పర్యటిస్తారని నేడు ఇక్కడ అధికార రీత్యా ప్రకటించబడింది.

శ్రీమతిగాంధి పాతమార్గం మీదుగానే, అనగాసిక్కిం—భుంటీలోయ(టిబెట్)మీదుగా ప్రయాణంచేసి భూటాన్‌లోని పారోయోలోకు కుంటారని తెలుస్తోంది.

ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ గత నెలలో జరిపిన పర్యటన అనంతరం శ్రీమతిగాంధితలపెట్టిన ఈ పర్యటనను సమీక్షాప్రాధాన్యతగా పరిగణిస్తున్నారు.

ప్రస్తుతం విదేశాలలో పర్యటిస్తున్న పిక్కింరాజు శ్రీ పాల్‌దోర్జీనామ్‌గ్యాల్ మే 1వ తేదీన స్వదేశానికి తిరిగి వస్తారని అనుకుంటున్నారు.

నదీజలాల వివాదం

సత్వర పరిష్కారావశ్యకతపై ముఖ్యమంత్రులకు కేంద్ర సలహా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : దేశశ్రేయస్సు దృష్ట్యా కృష్ణా—గోదావరి నదిజలాల వివాదాన్ని "శీఘ్రంగా పరిష్కరించుకొనవలసిన" అవశ్యకతను, వివాదంతో సంబంధం కల వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్రం వివరించింది.

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డా. కె. ఎల్. రావు ఈనేల లోక్‌సభలో శ్రీ కె. హెచ్. పటేల్‌కు ఈ విషయం లిఖితపూర్వకంగా తెలియజేశారు.

మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నదీజలాలకు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించే కృషి ఎంతవరకు వచ్చిందని శ్రీ పటేల్ మంత్రిని అడిగారు.

కె. వి. కృష్ణారావు విమర్శ

హైదరాబాదు, ఏప్రిల్ 22 : నదీజలాల వివాదంపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధానం కచ్చితమైనదికాని అసమర్థత"నని మారిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి, శాసనసభ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అయిన శ్రీ కె. వి. కృష్ణారావు నేడు ఆరోపించారు.

కృష్ణానది జలాలపై 1951 అంతర్రాష్ట్ర ఒప్పందం అమలుకు ఒక ట్రిబ్యునల్‌ను నియమించవలసిందిగా కేంద్రాన్ని అభ్యర్థించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించుకున్నదంటూ వెలువడిన వార్తపై శ్రీ కృష్ణారావు పత్రికావిలేకరుల వద్దలో వ్యాఖ్యానిస్తూ ఈ మాట అన్నారు. ఇంత కాలంనుంచి మహారాష్ట్ర 1951 ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనేవున్నా, ఆంధ్ర ఎటువంటి అభ్యంతరం లేవదీయ లేదు. మహారాష్ట్ర చర్యకు ప్రధానంగా మైసూరు నిరసన తెలిపింది." అనికూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అప్రమత్తముగా ఉండి, సమాలంగా సమస్య చేపట్టి వుంటే నదీజలాల వివాదం ఏనాడో పరిష్కరం అయి ఉండేదనీ, నాగార్జునసాగర్ డామ్ పై క్రెస్ట్‌గేట్లు ఏర్పాట్లకు ఎలాంటి నిరసన వచ్చేదికాదనికూడా శ్రీ కృష్ణారావు అభిప్రాయపడ్డారు.

వ్యవసాయ పరిశ్రమ సంస్థ

మేనేజింగ్ డైరెక్టర్‌గా బి. ఎస్. రామన్ నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 22: రు.3కోట్ల వ్యయంతో నెలకొల్పబడిన వ్యవసాయ పరిశ్రమల సంస్థ మేనేజింగ్ డైరెక్టరుగా పారిశ్రామిక సంబంధాలశాఖ డైరెక్టర్ శ్రీ బి. ఎస్.రామన్‌ను ప్రభుత్వం నియమించిందనీ, ఆయన త్వరలోనే పదవీస్వీకారం చేస్తున్నారనీ, రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఈ సంస్థపైన పెడుతున్న 3 కోట్ల రూపాయల పెట్టుబడిలో 52 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 48 శాతం కేంద్ర ప్రభుత్వం సమాన భాగంగా భరిస్తాయని మంత్రిచెప్పారు.

శ్రీ తిమ్మారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ సంస్థ బుల్‌డోజర్లు, బావిత్రవ్వడం యంత్రాలు, ట్రాక్టర్లు, సంటలు రక్షించే యంత్రాలు, ఆ యంత్రాల విడిభాగాలు తయారు చేయడమేగాకుండా పాడి పశువుల యంత్రాలను మరమ్మత్తు చేయడానికి కూడా ఉద్దేశించబడిందని వివరించారు.

కచ్ సత్యాగ్రహం

ఎం.పి.ల అరెస్టుపై లోక్‌సభలో రభస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : కచ్‌బాడవ ప్రాంతంలో నిన్న నలుగురు లోక్‌సభ సభ్యుల అరెస్టుపై నేడు లోక్‌సభలో కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రంగా వాదోపవాదాలు జరిగాయి.

ఈ అరెస్టులను గురించి సభాపతి ప్రకటించగానే శ్రీ సమర్‌గుహ (సి.ఎస్.పి.), శ్రీ రాజార్ (ఎస్.ఎస్.పి.) లేచి, కాంగ్రెసు "దేశానికి ద్రోహం చేసింద"ని, ఈ అరెస్టులపై సభలో చర్చ జరగాలని కోరారు.

ప్రతిపక్షాల్లో 'బహిరంగ' పరచడానికి చర్చ జరగాలని శ్రీ శశిభూషణ్ (కాం) కోరారు. దానితో ఆయనను, శ్రీ జార్జి ఫెర్నాండెజు (ఎస్.ఎస్.పి.), శ్రీ రాజార్, శ్రీ సమర్‌గుహ, శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా (జనసంఘం) లను సభ్య కోపోద్రిక్తమైన వాదోపవాదాలు చెలరేగాయి. శాంతపడవలసిందని సభాపతి పదేపదే కోరినా ఈ వాదోపవాదాలు సుమారు 7 నిముషాల పాటు కొనసాగాయి. సభ్యులు అప్పటికల్లా రేయి ఆయిన ప్రారు.

సభ్యులు అన్నదేదీ వ్రాసుకోవలదని విలేకరులను కోరుతూ, ఇవాళ ఎలాంటి చర్చ జరపడానికి వీల్లేదని సభాపతి గట్టిగా తీర్పు ఇచ్చారు. రేపు సభా కార్యకలాపాల వంపులో చర్చ జరుగుతుందన్నారు. అధికారపూర్వకంగా తమకెట్టి సమాచారం అందకపోయినప్పటికీ అరెస్టయినవారు విడుదలైనట్లు పత్రికల్లో వార్తలు వచ్చినవని ఆయన వెల్లడించారు. అరెస్టు అయినవారిలో శ్రీ హేంబారువా, శ్రీ మధు లిమాయే, శ్రీ జగన్నాథరావుజోషి, శ్రీ నాథ్ పాయ్ ఉన్నారు.

ఈ అరెస్టులు వారంటు లేకుండా జరిగినందుకు సభ్యులు సావధాన, వాయిదా, సభాహక్కుల తీర్మానాలకో నోటీసులు ఇచ్చారని సభాపతి అన్నారు. ఇది చట్టం సంబంధమైన ప్రశ్న అని దీనికి ఇక్కడ పరిష్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు.







బి. కె. రావు

జన సంబంధ శాఖ కొత్త డైరెక్టర్

హైదరాబాదు, ఏప్రిల్ 22 : జనసంబంధ శాఖ డైరెక్టర్‌గా శ్రీ బి. ఎస్. రాజుడ్ స్థానే కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ బి. కె.రావును ప్రభుత్వం నియమిస్తుందని ఇక్కడ తెలియవచ్చింది.

రాష్ట్రవ్యాప్తంగా ధారణ కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 22: భూమిశిస్తు పెంపుదలచట్టాన్ని నిరసించి శిస్తునూబులో అధికారులు జరుపుతున్న దర్యాప్తానికి నిరసనగా రాష్ట్రం అంతటా రెవిన్యూ కార్యాలయాల ముందు మే ఆరు, ఏడు తేదీలలో ధారణ జరుపవలసిందిగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోగల రైతు సంఘం రైతులకు పిలుపు లుచ్చింది.

ఈ విషయాన్ని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు పత్రికావిలేకరుల గోష్ఠిలో తెలియ జేశారు. వ్యవసాయ సంస్కరణల అమలు బంజరు భూములు పంపిణీ గిరిజన ప్రాంతాలలో మిత్తిదారీపద్ధతి రద్దు మొదలయిన అంశాలపై దృష్టిసారించడానికి కూడా ఉద్యమం ఉద్దేశింపబడిందన్నారు.

భూమిశిస్తు పెంపులో సూచించిన విధానాన్ని అమలుపరిచడం జరుగడంలేదని శ్రీ రావు అన్నారు. చట్టవిరుద్ధమైన జప్తులు అధికారులు చేస్తున్నారన్నారు. ఎవరైనా అధికారిని ప్రశ్నిస్తే అతనిని తప్పుడు ఆరోపణల పై అరెస్టు చేయడం జరుగుతుందన్నారు (యు. ఎస్. ఐ.)

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణవిద్యుదీకరణ

హెచ్చు నిధులు కేటాయించాలని కేంద్రానికి ఆంధ్ర ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 :

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు నేడు కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. రావును కలుసుకొని రాష్ట్రంలో గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం విస్తరణకు మరింతగా నిధులను కేటాయించాలని ముక్తి కంఠంతో విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో రాయలసీమ తదితర కొన్ని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్రాముఖ్యాన్ని ఇవ్వాలని, గొట్టపు బావులు, పంపు సెట్ల కోసం రాష్ట్ర ప్రగతికలో సంబంధం లేకుండా ఎక్కువ నిధులను కేటాయించాలని వారు కోరారు.

మహారాష్ట్ర, మద్రాసులతో పోల్చి చూసినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ విద్యుదీకరణకు కేటాయించిన మొత్తాలు చాలా తక్కువని, వారు ఆందోళన వెలిబుచ్చారు.

దానిపై ఆంధ్రప్రదేశ్‌లో నీటి పారుదలను, విద్యుచ్ఛక్తిని సమాన ప్రాయిదాలో అభివృద్ధి చేయడమేగాక కాలువల ద్వారా నీరు సరఫరా చేయడం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వ్యయాన్ని గ్రామీణ విద్యుదీకరణ నిధులనుంచే భరించవలసివుంది కాబట్టి గ్రామీణ విద్యుదీకరణకు హెచ్చు మొత్తాలు కేటాయించడం సాధ్యపడుటం లేదనికి వివరించడంజరిగింది.

అయితే గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం విస్తరణకు యితర మార్గాలను అన్వేషించడం జరుగుతోందని అమెరికా డాలరుతో ప్రయోగాత్మకంగా గ్రామీణ విద్యుదీకరణ సహకార సంఘాలను ప్రారంభించడానికి చేసిన అయిదు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని వారికి తెలుపబడింది.

Tenby Pilot
పెన్‌బి పైలెట్
సీలింగ్ రోసెస్
Ref. No. C. R. 7

తల నీలాలు వేలం

నెల్లూరుజిల్లా, తూర్పూరు తాలూకా పెంటకోటలో వేంచేసియుండు శ్రీ వెనుకటియ్యపెంటయ్య స్వామివారి బ్రహ్మోత్సవములో మొట్టమొదటలక్రింద వచ్చిన తలనీలాలు 30—4—68 తేదీన సాయంత్రము నెల్లూరులో హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ ఆస్థానంలో కమిషనరు వారి సమక్షమున బహిరంగ వేలములో విక్రయింపబడును. ముందుగా రు:500/— ధరావత్తు చెల్లించి పేరుకొనవలయును. శరీరములు సైబీరియా సొసైటీకు పంపబడును. ఒకటవరకం 2 అ: యుండునని 32 పౌ. రెండవరకం 1½ అ: " 80 " మూడవరకం 10 అం: " 53 " 16 బస్తాలు విడి వెంట్రుకలు 844 "

1009

గోనుపల్లి 13.4.68 } పి. రాజగోపాలా రెడ్డి
ఎక్జిక్యూటివ్ అధికారి

ఏలూరు ప్రి.డి.ముసలిబుకోర్టులో

O. S. 4/68

వాదిః షరీఫ్ ఉన్నీసాబేగం వారు అయినందున గార్డియన్ తండ్రి మహాషరీఫ్.

ప్రతివాదులు 1. సయ్యద్ కుబాబాద్ 2. సయ్యద్ దాదా.

మైనరు వారి మనోవర్తి వగైరా పరిహారములు కోరుచూ దాఖలు చేసిన పైనెంబరు దావా ప్రతివాదులు నోటీసు నిమిత్తం 16—5—68వ బుధవారం అయివున్నది. సదరు తేదీన ఉ: 11 గంటలకు పైకోర్టులో ప్రతివాదులు హాజరుకానిచో, ఎక్స్‌పార్టీగా తీర్పు యివ్వబడునని యిందు మూలముగా తెలియపర్చబడ్డదని నది.

ఏలూరు 11.4.68 } సందూరి పార్థసారథి, వాదికరపు అడ్వొకేటు.

కొత్తపల్లి గ్రామపంచాయతి

టెండరు నోటీసు

వచ్చిన తాలూకా కొత్తపల్లి పంచాయితీ ఆఫీసు భవనము కట్టుటకు సీలువేసిన టెండర్లు 30—4—1968వ తేదీ సాయంత్రము 3 గంటల వరకు తీసుకొనబడును. మరియు 3—4. గంటల మధ్యలో టెండరు దార్లు నమక్షమున తెరువబడును. ఎస్టిమేటు మొత్తము రు: 4500/— టెండరు పంపగోరువారు రు:225/-- రూపాయలు డిపాజిట్టుకట్టి రశీదుపొంది టెండరుకు జత పరచవలయును. ఇతర షరతులు పర్యవేక్షకుని సమక్షములో తెలుసుకొనవచ్చును.

(సం) జె. వెంకటేశంరెడ్డి,
సర్పంచి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఈ క్రిందితెలిపిన సామాగ్రి సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. స్టాండర్డు పనిముట్లు మరియు ఉపకరణములతో ఆఫీసు టెంటు పూర్తిగా సప్లయి చేయు—పరిమాణం 16' × 16' నెంబర్లు—2.

2. స్టాండర్డు పనిముట్లు మరియు ఉపకరణములతో ఆఫీసు టెంటు పూర్తిగా సప్లయి చేయుట పరిమాణం 15' × 10' నెంబర్లు—4.

(1) భారీ టెండరు డాకుమెంట్లు మరియు స్పెసిఫికేషను, సూపరింటెండింగు ఇంజనీరు, మెకానికల్ మరియు వర్క్‌షాప్స్ సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్ వారి ఆఫీసునుండి పనిదినములలో యేనాడైనా, ఉ: 10—30 నుండి సా: 5 గంటలవరకు సెట్టు ఒకటికి రు:5—15 వంతున రొకముగా చెల్లించి లేక భారీ టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపగోరినచో రు.1 — అదనముగా (అనగా మొత్తము రు.6—15) పోస్టేజి కొరకై, పోస్టల్ ఆలస్యములకు అవకాశం లేకుండా తగినంత ముందుగా పంపి, పొందవచ్చును. భారీ టెండరు షెడ్యూళ్లు 15—4—68 తేదీ నుండి 10—5—1968 తేదీ వరకు పొందవచ్చును.

(2) ఈ క్రింది సంతకము దారునిచే టెండర్లు తేదీ 15—5—68సా: 4 గంటల వరకు అందుకొనబడి, అదేదినము సా:4—30 గంటలకు హాజరై యున్న టెండరర్ల యెదుట తెరువ బడును.

షరతులు

1. టెండర్లలో ధరావత్తు సొమ్ము క్రింద రు.100 —చెల్లించవలెను. ఈ డబ్బును సూపరింటెండింగు ఇంజనీరు, మెకానికల్ అండ్ వర్క్‌షాప్స్ సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్—4వారి పేరు మీదబ్యాంకు డ్రాఫ్ట్‌గా పంపవలెను.

2. ధరావత్తు డిపాజిట్ క్రింద బ్యాంకు డ్రాఫ్ట్ జతపరచి పంపని టెండరు అంగీకరింపబడదు.

3. విజయము పొందని, టెండరర్ల డిపాజిట్లు వారికి వాపసు చేయబడును.

4. ఏస్థితిలో కూడా టెండరు డాకుమెంటు ఖరీదువాపసు చేయబడదు.

(సం) జి. కె. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి.డబ్ల్యు.డి. మెకానికల్ & వర్క్‌షాప్స్-సర్కిల్, హైదరాబాద్.

ఆంధ్ర సచిత్ర వారపత్రికి చదవండి

ప్రకటన

పెర్మిన్ బి లు, స్టీలు సామానుకు పీరేక వేళ్లో అర్థరూ. కలిగి నెలకొరు. 300 బ్రాంచులు కావలెను. యస్. కె. పి. పి కాంట్రాక్టర్—తాండూరు.

ట్రూ నిస్టర్లు

రు. 20/— అలే ట్రూనిస్టర్ కొనువారికి వద్దతిప్పి రు. 20/—అలే, రు.300విలువగల ఆల్‌కరత్తెబ్యాండ్, ట్రూ నిస్టర్ పంపబడును. మీఆర్డరు ఇంస్టిక్షనులో నేడే వ్రాయండి. Ceylon Traders. AP 22) Post Box 1257, Delhi-6.

వ్యాపారము

మా ప్రపంచ ప్రఖ్యాత రోమరీ గడియారము: లకు పి విరామసమయంలో అర్థరు సేకరించి పెట్టు రు. 600 సంపాదించండి. మా ఉచిత షరతులకు: శాంపిల్ గడియారమునకు (వ్రాయండి: Tai Co APT—88) P. Box 1384, Delhi—6.

ఏజెంట్లు కావలెను

(అంది ళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై క్రయించుటకు న్యూస్ ఏజంట్ కావలెను.

పూరు	ఎల్లా
పేనముద్రం	— అమ్మంపెంట్
నాందేడు	— నాందేడు

మేనేజర్ ఆంధ్రపత్రిక

టెక్నికల్ క్లాసులు

నెలకు రు. 120నుండి రు.220 జీతములుగల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫీస్టులనను, సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లుగను P. U. C., H. S. C. S. S. L. c. & Matric Passed or Failed (Boys & Girls)కు శిక్షణ యివ్వబడును. రు. 1 ఎం. ఒ. పంపిన ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారం అడ్మిషనుకు పంపబడును. Principal, B. T. & T. T. College, 1/14, Brodipet, Guntur-7, (Regd by Govt)

చేలం అమ్మకం

వేదాయపాలెం స్టేషన్‌వద్ద 43 తొలగింపబడిన వాగనులను, లాడేపల్లివద్ద 55 తొలగింపబడిన వాగనులను, రాజమండ్రి, బిట్రగుంటలు, తెనాలి లోకోషెడ్ అందుగల 9 బ్రాంచ్‌లోకో ఇంజనులను, తాడేపల్లి అర్ లోకో. దేవరపల్లి 20—4—68 తేదీన ఉ. 10 గంటలకు వ్రకియంపబడును. అన్నగేట వద్దగల 22 తొలగింపబడిన వాగనులను, అమాల్‌గోల్ వద్ద 45 తొలగింపబడిన వాగనులను, మరియు 39 తొలగింపబడిన వాగనులను, 9 లోకో మోటివ్‌స్టీల్ బాయిలర్లను 3 లోకో ఇంజనులను, రైలు పట్టాలను, ఇరుసులతోగల చక్రములను, 40/45 గాలనుల పీపాలు మరియు డ్రమ్ములు వగైరాలను, హుబ్లి జనరల్ స్టోర్స్ డిపోయందు 29—4—68 ఉ. 10గంటలకు, దక్షిణ మధ్యరైల్వే కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వారి ఉత్తర్వుల ప్రకారం వ్రకయింపబడును. (తాడేపల్లి మరియు హుబ్లి యందుగాక ఇతర స్థలములలో మెటీరియల్సును వేములు తేదీలకు ముందుగాను, తాడేపల్లి మరియు హుబ్లిలో నిర్ణీతమైన తేదీలు, వేళలందు తనిఖీ చేసుకొన వచ్చును) చంద్రమణి & కంపెనీ, మద్రాసు—1.

నేషనల్ రీసర్చి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్—9 రీజినల్ రిసర్చి లేబొరేటరీస్ ఆవరణలో నెలకొనియున్న "ఆక్టివేటెడ్ కార్బన్స్" తయారుచేయు ప్లాంటును పూర్తిగా కొనగోలు చేయుటకు లేక లీజుకు తీసుకొనుటకు పై కార్పొరేషన్ సెక్రటరీచేసిలువేసిన టెండర్లు 18—5—68వరకు కోరబడుచున్నవి. ధరావతు గా రు. 5000 లను బ్యాంకు డ్రాఫ్టురూపంలో సెక్రెటరీ, నేషనల్ రిసర్చిడెవలప్‌మెంట్ కార్పొరేషన్, మండీహౌస్, లిట్టన్‌రోడ్, న్యూఢిల్లీ—1వారి పేరన మద్రాసే ప్రతి టెండరుతోపాటు పంపవలెను. టెండర్లు 21—5—68 ఉ. 11 గంటలకు సదరు కార్యాలయములో హాజరైన టెండరర్లు లేక వారి ప్రతినిధుల ఎదుట తెరిచెదరు.

ప్లాంటును ఇచ్చుట విడదీసి మరియొక ప్రదేశములో వెలకొల్పుటకు వీలుండదు. రీజినల్ రిసర్చి లేబొరేటరీ, హైదరాబాద్‌వారు ఇప్పటి ప్రదేశములోనే సదరు ప్లాంటు నిర్వహణకు ఇచ్చదగి మధ్య అంగీకారయోగ్యమైన షరతుల మేరకు తగిన సదుపాయములు చేయగలరు. ఎక్విప్‌మెంట్, మెటీరియల్స్ షెడ్యూల్ సెక్రెటరీ, నేషనల్ రిసర్చి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వారివద్ద మరియు, డైరెక్టర్ రీజినల్ రిసర్చి లేబొరేటరీ, హైదరాబాద్—9 వారివద్ద లభించును. వీటికై రు. 5 లను నగదుగా లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా చెల్లించవలెను. ప్లాంటు "ఉన్నది ఉన్నట్లే, ఉన్నచోటనే" అను పద్ధతిన విక్రయించబడును. తర్వాత ఎట్టి క్లెయిములు అనుమతించరు. ప్లాంటును అన్ని పనిరోజులలోనూ ఉ. 10 గం. లగాయితు సా. 4 గంటలలోగా 29—4—68 నుండి 4—5—68 వరకు, డైరెక్టరు, రీజినల్ రిసర్చి లేబొరేటరీ, హైదరాబాద్‌వారిపూర్వానుమతితో పరిక్షించవచ్చును. టెండరు అంగీకరించుటకు లేక నిరాకరించుటకు హక్కు రిజర్వు చేసుకొనడమైనది.

DAVP. 778(1)/68

ఆంధ్రాభ్యుదయం దేశోద్ధారకుడు

—తెన్నేటి విశ్వనాథం భక్త్యంజలి

హైదరాబాద్, ఏప్రిల్ 22: ఆంధ్రప్రదేశ్ జ్యోతిర్వేద సంవత్సర ఆర్యభాద్రపద శుద్ధ సోమవారం సాయంత్రం జరిగిన దేశోద్ధారక తిలకుని ఉత్సవ సమావేశంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం తమ అధ్యక్షోపన్యాసంలో భావ వెచ్చాలు:

ఆ మహాపురుషుని పుణ్యమూర్తిని గురించి పెద్దలెందరో చెప్పారు. ఇంకా నేను చెప్పగలిగింది ఏమున్నది? అని మాట్లాడడం ఒక ఆచారం. అయితే దేశోద్ధారుని గురించి ఎంతసేపు మాట్లాడినా, ఎందరు మాట్లాడినా మాట్లాడవలసే ఉంటుంది. అట్టి మహాపురుషుడు ఆయన.

నాగేశ్వరరావుపంతులుగారు విద్యాభ్యాసం అయిన తర్వాత జీవనవృత్తి సాధనకు కొరుకుంతోకలకత్తా వెళ్ళారు. స్వయం కృషితో జీవితాన్ని ప్రారంభించారు. దేశమంతా సూర్యు చైతన్యం పెల్లి విరుస్తున్న రోజులవి. ఉద్యమం సిద్ధపడుచు వ్యతిరేకంగా ఆందోళన జరుగుతున్న రోజులవి. మానవుడైన అభ్యుదయకుడికి పెలిరుస్తున్న రోజులవి. బెంగాల్, బిహార్ ఒరిస్సా, అదే రాష్ట్రంగా ఉన్నప్పుడు ఒరిస్సా వేరుగావాలని ఒక నినాదం వినిపించింది. ఆ సమయంలో కలకత్తాలోని బొంబాయికి పంపులుగారు అను ఒకాయన మార్వాడీ. గొప్పపుత్రత శాతకర్ణినుంచి అపూర్వమైన ప్రతిష్ఠ గొప్ప చరిత్ర కలిగిన ఆంధ్రులకు ప్రత్యేకమైన రాష్ట్రం లేకపోయిందనేటటువంటి ఆలోచన ఆవేదన వారికి ఆనాడు కలిగింది. వెంటనే ఆ భావానికి రూపకల్పన చేయడానికి ప్రచారం చేయడానికి ఒక వార పత్రికను ఆరంభించారు. అప్పుడు తాండవంటూడా ప్రారంభించారు. ఈ రెండు సంస్థల స్థాపనలోను ఆంధ్రాభ్యుదయమే వారి ధ్యేయం. ఆనాటి పత్రికను వారు ప్రారంభిస్తూ ప్రాణసమానంటి ధ్యేయం లక్ష్యం తెలిపేటటువంటి సంపాదకీయం స్వర్ణోత్సవ సంచికలో పునర్ముద్రణ చేశారు. అది గనుక చదివినట్లయితే నిజాలమైన వారి ఆశయాలు బోధపడగలవు.

ఆంధ్రాభ్యుదయ సంఘాలు బలపడుతూ వచ్చినవి. యుద్ధం రాబోతున్నది. రాక పూర్వమే ఆయన ఆంధ్రదేశానికి వచ్చి ఆంధ్ర పత్రిక ప్రకటించడం మంచిదని పద్రాసుకు మకాం మార్చారు. ఆంధ్రుల సర్వతో ముఖాభివృద్ధికి ఒక కార్యక్రమం చేసుకుని కంకణం కట్టుకుని పనిచేశారు. అందుపల్లనే ఆయన వ్రాసిన వ్రాతలకు పటుత్వం నీర్పు కలిగింది. స్థిరమైన ధ్యేయం గనుక చేయ్యబడుతూ వాసు పటుత్వం ఉండేది. నారి రచనలు యందు పదహారు కులాల జీవనంనిండి ఉండేది. ఆ చదువుకునే రీతిలోనుండి ఆంధ్రులందరూ కలుగుతుండేవి. అంటే వారికి చిరుకోపంపుట్టనికొందరన్నారు. అయినా ఆయన సాత్విక పురుషులు క్రిందికి లెక్కచ్చి ఆంధ్రాభ్యుదయ భావాలను ప్రచారంచేశారు.

ఆంధ్రులకు వేరు రాష్ట్రంకోసం ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమంలో శ్రీ కొండా వెంకటప్పయ్య, శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య, శ్రీ కోవెల్ల హనుమంతరావు వృత్తులు వదలుకొన్నారు, గాంధీగారు చెప్పినదానికి ఆరు ఏళ్ల ముందే ప్రజాసేవా ధ్యేయంతో ఏడు ఈ పనిచేశారు. ఆంధ్రప్రత్రిక వేదంగా ఈ ముగ్గురు ప్రవక్తలుగా ప్రచారం చేశారు. భారతీయ సంస్కృతి భారత జాతి అంటే వారికి ఒడలు పొంగింది. ఆంధ్ర కూడా దేశంలో భాగం గనుక ఆంధ్ర సంస్కృతిని ముందు గుర్తించాలని వారు కృషి చేశారు. ఆంధ్రత్వాన్ని గుర్తించి ఆంధ్ర సంస్కృతి ఆంధ్ర భాష వికసించినప్పుడే భారతీయ సంస్కృతి ప్రబుద్ధం కాగలదని అంతా వ్రాశారు. ఆంధ్రత్వము భారత జాతీయ తత్త్వము సమంగా భావించి వారు ముందడుగు వేశారు. వేసిన కాలు వెనుకకు తీయలేదు. గాంధీగారు మన దేశానికి వచ్చి క్రొత్త ఉద్యమం ప్రారంభించారు. నాగేశ్వర రావు పంతులుగారు, వెంకటప్పయ్య ప్రకాశం గారలు ఈ ఉద్యమంలో దిగారు. వారు ఎంత ముందుకు పోయారో అంతకన్నా ముందుండేది ఆంధ్రపత్రిక.

భారతి శిల్పకళను, చిత్రకళను ఎంతో పోషించింది. పంతులుగారు చిన్నప్పుడు వారి శ్రద్ధ నాటకంలో చంద్రమతివేషంవేసేవారు. ప్రకాశం, వెంకటప్పయ్యలు కూడా వేషాలు వేసేవారు. చిన్నప్పుడు ఈ పెద్దలు ముగ్గురు నాటకరంగంలో ఎలా వీరవిహార చేశారో పెద్దవారయిన తరువాత రాజకీయ రంగంలో విశ్వవిహారం చేశారు. ఆ లోజలలో గాంధీగారు ఎలా ఉండేవారు, ఆయనమొఖర్భుష్కులు ఎలా ఉండేవి, ఎక్కడ ప్రార్థన చేశారు, ఏమిబోధచేశారు, ఇవన్నీ ఏరోజ కారోజ ఆంధ్రపత్రిక చెపుతూ ఉండేది. గ్రామ గ్రామానికి ప్రచారమైంది. మాకు వారితో పరిచయం లేదని చాలామంది అంటూ ఉంటారు. దానికల్ల విచారంలేదు. అలాగేవలసి లుగారినికూడాకొందరు చూచిఉండలేకపోవచ్చు అయితే వారు చిరంజీవులు. ఇప్పుడు గాంధీగారిని పరిచయపేస్థితి వచ్చింది. కాని గాంధీగారు, పంతులుగారిసిగూర్చి యువతరంవారు తెలుసుకోవడం అవసరం. ఇది మన కర్తవ్యం.

ఆంధ్ర పత్రిక సూత్రప్రాయంగా ఆంధ్ర మంత్రం ఉపదేశించిన ప్రథమ ప్రవక్త నాగేశ్వరరావుపంతులుగారు.

ఇప్పుడు మనస్థితి ఎలాఉండంటే మన తండ్రి, తాత, ముత్తాతలమగూర్చి అంటే మూడు తరాలకుమించి మనవారిగూర్చి చెప్పలేకుండా ఉన్నాము. మొన్న ఒక కుర్రవాడు నాకు కన్పిస్తేమీయింటిపేరు ఏమిటేలని అడిగాను. మా యింటిపేరు నొ నొ అని బదులిచ్చాడు. మీ యింటిపేరు ఏమిటి అన్నాను. అది ఇప్పుడు మీకు అవసరంలేదు అన్నాడు. అది మన ప్రస్తుత స్థితి. మనలను మనమే మర్చిపోయిన స్థితి. మనలను మనవారిని ఎవరికో తెలియనిది ఆశపడుతున్నాము. అలాగే ఇతరులకు పంతులుగారి పేరుకూడా తెలియనివారు ఉంటే ఆ లోటు మనది. మనం పెద్దలను మనం సరిచేసికోవడం అవసరం. పూర్వజులయిన మన పెద్దలను గూర్చి పిల్లలకు చెప్పారు. ఈ చరిత్రను మరొకరికి లోకానికి పంచితే బాగు.

పెద్దలను గూర్చి చెప్పవలసిన బాధ్యత నాపై పూజాంజలిగా ఉన్నది. ఇది ఆత్మీయమైనది. జాతి యాత్మగుండిది. పూర్వుల చరిత్రలు ప్రాయడం చాలా ముఖ్యమైనది. పరిశోధనాన్ని ఉంటాయి. ప్రాసే రచయితలు లేకపోతే మనకు కొదవలేదు. అయితే అట్టివారికి మనం సహాయంచేయడం ధర్మం. పనిచేస్తే ఎక్కడైతే ఆంధ్రదేశాన్ని ఆంధ్రత్వాన్ని పెంచడానికి తెర్చాలో జాతీయోద్యమంలో అపారమైన త్యాగాలు శాశ్వత పరిక్రమాలు చూపించాలో అట్టివారి చరిత్రలు ప్రాసేవారికి తగినసలహాలుకిట్టించి సహాయంచేయాలి.

స్వాతంత్రోద్యమచరిత్ర అని ఈ మధ్య ఒకగ్రంథం వ్రాశారు. ఆంధ్రజాతి నిజస్వరూపం దానివలన తెలుస్తోందని నేనుచెప్పలేను. ప్రభుత్వంవారు సంతులగారి చరిత్రకంటే వ్రాయిస్తున్నారు. ఈసందర్భంలో తిలకజయంతి సంఘంవారు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించాలి.

నాగేశ్వరరావు పంతులుగారు భిన్నమతాలు ఉండవు నిరాడంబరులు. అప్పట్లు సంపాదించిన పెద్ద ఇనాములూ ఆంధ్రపత్రిక, అన్ని లాంఛనం, భారతి మొదలయిన సంస్థలన్నీ పెట్టుబడి ఉన్నవారికి నిధులు ఎవ్వడూ లేదు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీచరిత్ర నాగేశ్వరరావు పంతులుగారి చరిత్రతో కలిసి పోయాయి. రెండింటిని ఏ మాత్రము వేరు చేయ వీలులేదు. ఇప్పుడుంటే వారిని ఏమంటే బాగుంటుంది. ద్రోణాచార్యులం వారా? ద్రోణాచార్యుడు కౌరవుల పక్షం ఉన్నాడే. పాండవుల వైపు ద్రోణాచార్యుడు ఉండి ఉంటే అట్టి పాండవపక్షపాతియైన ద్రోణాచార్యుడు అని నాగేశ్వరరావు పంతులుగారు అనవచ్చు అంత సహాయం వారికి ఆ రోజులలో లేకపోతే కాంగ్రెసు ఉద్యమం, ఆంధ్రోద్యమం ఎలా సాధ్యమయేవి. ఆంధ్ర పత్రికకో ఆరుతెలుగు కలం పారిపోయి అట్టి కలం నేరాకరికి లేదు. ఆంధ్రదేశంలో కలం ఉరికిలా నేరుగా మనవారికి పెద్దలందరూ ఆంధ్రపత్రికలో శిక్షణ పొందారు. తమశక్తిని ఆంధ్రప్రత్రికకు యిచ్చారు. దాని శక్తినివారు తీసుకొన్నారు. ఆ విధంగా సరస్వతం పంచిపెట్టారు. ముందడుగుతప్ప వెనుకడుగు లేదు. స్వరాజ్య ఉద్యమాన్నిగూర్చి నిర్ణయంగా వార్తలను ప్రచురించిన ధైర్యం తెలుగులో ఒక్క ఆంధ్రపత్రిక, ఇంగ్లీషులో స్వరాజ్యపత్రికకే ఉండేవి వారి దాత్పర్యం చదువుకొనే గ్రావణం, ఆంధ్రపత్రిక, భారతి వెన్నుగ్రంథాలయంగానిలేదు. నిర్మాణ కార్యక్రమం భారతజాతీయుల ఆంధ్రత్వము మేళవించి ఆయనకు కళాపూర్ణతనుతెచ్చాయి. నిజంగా స్వరాజ్యం వచ్చేవరకు ఆయనప్రతికి ఉన్నట్లయితే భారతప్రభుత్వం పద్మవిభూషణ బిరుదు ఇచ్చేది.

సత్కార్యము, సదాశయము, సద్భావము ఏది ప్రారంభించిన వారి తోడ్పాటు ఉండేది. భవిష్యత్తు, తరాలవారికి ఇట్టివారి చరిత్రలు తెలియచేయాలి. ఆ చేసే ప్రచురణలలో ప్రజాహృదయాలు వారి సంపూర్ణ స్వరూపం చిత్రితమయేటట్లు చేయాలి. ఇటువంటి పుస్తకములను తలుచుకొన్నపుడు ఒళ్ళు పొంగుతుంది. భద్రాచలంలో, శ్రీశైలంలో కూడా వారు భక్తులకు జ్యోతిర్మయమగ చేయుంచారు. అట్టి మహనీయుని సంస్మరణ మనకు ఉత్తేజకరం కాగలదు.

శ్రీ వేదాల రామానుజస్వామి అభినందన చెబుతూ ఆంధ్రపత్రికవారు ప్రచురించిన పంతులుగారి శతజయంతి సంచిక తరచి చదివినకొద్దీ ఇంకా చదవాలనిపిస్తుంటే కుతూహలం కలిగే పంతులుగారి ఆత్మ ప్రబోధకమైన రచన అన్నాయని, భగవద్గీతకు వారు వ్రాసిన వ్యాఖ్యకు సాటి వేరొకటి తమకు కనిపించలేదని అదే ఆ ధర్మాత్ముని గొప్పతనానికి నిదర్శనమని అన్నారు.

—:o:—

రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. ఎన్నికలు

అధ్యక్షులుగా శ్రీ వెంకటస్వామి ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22: పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి నాయకత్వం వహిస్తున్న వర్గం కూడా నేడు రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. ఎన్నికలు జరిపి, వేరొక కార్యనిర్వాహక బృందాన్ని ఎన్నుకోవడంతో రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. వ్యవహారాలలో ఏర్పడిన రాజీయాయి స్థితి తొలగిస్తాయని అందుకున్నది.

రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి.లో ఏర్పడిన రెండు వర్గాలలో శ్రీ జి. సంజీవరెడ్డి సారథ్యంలో నడుస్తున్న వర్గం నిన్న గాంధీ భవనంలో సమావేశమై కేంద్ర ఐ.ఎన్.టి.యు.సి. పంపిన పరిశీలకుడు శ్రీ గోపేశ్వర నమక్షంలో రాష్ట్ర శాఖకు ఎన్నికలు జరుపు కొన్న విషయం పాటకులకు విదితమే.

[illegible]

చంద్రుని వివరాల సేకరణకు అమెరికా కొత్త పరిశోధన

కేప్‌కెనడి, ఏప్రిల్ 22: చంద్రుడి మీదకాన్ని పంపించే మొదటి అమెరికన్ వ్యోమగాముల బృందంలో ఒక బృందం, అర్మ్‌స్ట్రాంగు గొట్టాలతో మందుగుండ్లను ప్రయోగించే పరికరాన్ని వెంటకొట్టుకుంటుంది. ఒక పిడాలు తమ చేత భూమిమీదనుంచి పంపిన సంకేతాలు ఆ మందుగుండ్లను ఆ పరికరం నుంచి ప్రయోగిస్తాయి. ఆ ప్రయోగాల వల్ల చంద్రోపరితలంపై చిన్న చిన్న ప్రకంపనాలు ఏర్పడతాయి. ఈ ప్రయోగాల వల్ల చంద్రోపరితలం వాతావరణాన్ని, చంద్రుడి లోపలి పరిస్థితిని, చంద్రోపరితలం అస్థిరాల మూలాన్ని కనుగొనవచ్చు. ఈ ప్రయోగాల అన్నిటిని పాస్టన్‌లోని జాతీయ వ్యోమ పరిశోధనా సంస్థ మండలి చంద్ర పరిశోధనా సంస్థ కౌన్సిలర్ శ్రీ జాక్ స్మాల్ వివరాలు.

సమీపమున ప్రత్యేకమైన సంవత్సరాలు పరిశోధనలు జరిపి ప్రయోగాలలో ఈ మందుగుండ్ల ప్రయోగాలు కలగ అతిపెద్దవి. ప్రయోగాల కార్యక్రమాలు సూపర్ శ్రీ బిల్డ్ హాస్ ఇప్పుడు సమన్వయంచేస్తున్నారు. మొదటి ప్రయోగం వచ్చే రెండవ ప్రథమ భాగంలో జరపాలని కడివరలో నిర్ణయం జరిగింది.

(యు.ఎస్.ఐ.)

భీమా సంస్థను విభజించే ఆలోచన

ఇంకా పరిశీలిస్తున్నట్లు మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ఏకైక వ్యవస్థగాఉన్న జీవితభీమా సంస్థను నాలుగు, ఐదు విభాగాలుగా విడదీయాలన్న ప్రతిపాదన యింకా పరిశీలనలో ఉన్నదని ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ప్రకాష్ వీర శాస్త్రి ప్రశ్నకు శ్రీ మొరార్జీ సమాధానం యిస్తూ, జీవిత బీమా సంస్థను నాలుగు, లేక ఐదు విభాగాలుగా విడదీయడం సంభవమేనని తాము విశ్వసిస్తున్నామన్నారు.

ఈ విషయాన్ని సాలుగు, ఐదు విభాగాలుగా ప్రభుత్వం పరిశీలించి, సిఫారసుచేసిన సంగతిని ప్రస్తావించి, "ఇది పరిశీలనలో ఉంది. నేను స్పష్టమైన ఒక నిర్ణయానికి రాలేదు, సభవారికి అర్థమయేటట్లు సమాధానం యివ్వడం నిర్వహణ కాదు" అన్నారు.

మరింత జీవిత బీమా వ్యాపారాన్ని ఆకర్షించేందుకు ఎక్కువ బోనస్‌ను ప్రకటించే విషయాన్ని గురించి అర్థికశాఖ పరిశీలించిందా అని శ్రీ జె. ఎం. లోబో ప్రభు ప్రశ్నించారు.

శ్రీ దేశాయ్ జవాబిస్తూ, జీవనబీమా సంస్థ ఖర్చుల సమస్యను పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారని, ఆ సంఘం నివేదిక అందితేకాస్త తామేమీ చెప్పలేమని అన్నారు.

దేశంలో సగటు జీవితపరిమాణం పెరిగినందున, ప్రీమియంరేట్లను భీమాసంస్థ తగ్గిస్తుందా అని శ్రీ ఎస్. కె. తాపూరియా అడిగారు.

శ్రీ మొరార్జీ సమాధానంఇస్తూ, తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసికొనడానికి భీమాసంస్థ కృషిచేస్తున్నదనీ, సంఘం నివేదిక అందితేకాస్త ప్రీమియం రేట్లు తగ్గించుపై తామేమీ చెప్పజాలమన్నారు.

గతమూడు, నాలుగేళ్లలోనూ పాలసీలలో ఏడుశాతం మురిగిపోయాయని, యిది ఆసాధారణమైన విషయం కాదని శ్రీ మొరార్జీ అన్నారు. ఇప్పుడు జీవిత భీమాసంస్థ యిస్తున్న బోనస్ జాతీయానికి పూర్వం కొన్ని కంపెనీలు యిచ్చే బోనస్ కన్నా తక్కువేనని ఆయన అంగీకరిస్తూ, యీ విషయాలు సన్నిటిని పూర్తిగా పరిశీలిస్తున్నామన్నారు.

శ్రీశైల వాతం నిరోధానికి మందు

తయారికి భారతీయ పరిశోధనా సంస్థల కృషి

హైదరాబాద్, ఏప్రిల్ 19: శ్రీశైలవాతం, వాపులనిరోధమందుల తయారికి కావలసిన పదార్థాలు హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధన సంస్థ త్వరలో కనుగొనే పద్ధతులని ఈ సంస్థలో ప్రయోగాలు చాలా పరిశీలన పూర్తిఅయ్యాయని సంస్థ డైరెక్టరు డా: జి. ఎస్.సిధూ విన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

ప్రయోగాలకు అవసరమైన పనిముట్లు, రసాయనిక ద్రవ్యాలు మొదలైన వాటి రూపంలో హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనా సంస్థకు లభ్యాలోని ప్రాంతీయ పరిశోధనా సంస్థకు జమ్మూలోని ప్రాంతీయ పరిశోధనా సంస్థకు అమెరికాకు చెందిన రికర్‌లాబొరేటరీలనుంచి సహాయం లభిస్తున్నది. పై మూడు సంస్థల తాలూకు శాస్త్రవేత్తలు అమెరికాలో పరిశోధనలు జరిపేందుకుగాను స్కాలర్‌షిప్‌లు కూడా ఇస్తున్నారు. ఈ మూడు సంస్థలలో జరిగే పరిశోధనా కృషికి రికర్‌లాబొరేటరీలు సాలువరిమూరు లక్షడాలర్లమేరకు సహాయం చేస్తున్నాయి.

భారతీయ పరిశోధనా సంస్థలు చాలా సమర్థవంతంగా పని చేస్తున్నవనీ, ఇక్కడ చాలా చురుకైన శాస్త్రవేత్తలు కొందరున్నారనీ, రికర్‌లాబొరేటరీ అధికారి డా: ఎడ్వర్డ్ ఇ. హెస్ అన్నారు.

మోటారుశకటాలపై పన్నుల భారం

కేంద్ర, రాష్ట్రాల వైఖరికి యాజమాన్య సంఘం విచారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22: అఖిల భారత మోటారు యూనియన్ కాంగ్రెసు యాజమాన్యసంఘంవారి 51వ త్రైమాసిక సమావేశం నేడిక్కడ ముగిసింది.

రోడ్డురవాణా పరిక్రమపై ప్రస్తుతపు పన్నులబరువు భారంవల్ల అభివృద్ధికి ప్రోత్సాహకరంగా లేదని కేంద్ర సంఘం నిర్ణయానికి యాజమాన్యసంఘంవారు కృతజ్ఞత వ్యక్తపరుస్తూ తీర్మానించారు.

పన్నుల విషయంలో ఏ మాత్రం మెరుగు పాటు చూపని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వైఖరికి వారు విచారం వ్యక్తపరచారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు రాష్ట్రంలో బస్సులపై పన్నును రెట్టింపు చేశారని వారు తమ తీర్మానంలో పేర్కొన్నారు. పెంపుదల చేసిన పన్నును ఉపసంహరించుకుని బస్సు యజమానులను ఆర్థిక బాధ్యతలనుంచి తప్పించాలని ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి చేశార

ఫక్తూన్లపట్ల భారత్ వైఖరి

పరిహద్దు గాంధీ నిశిత విమర్శ

జలాలాబాద్, (అఫ్ఘనిస్తాన్) ఏప్రిల్ 21: భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించుకోనడంలో ఫక్తూన్లు, తమ రక్తాన్ని ధారవోయడం ద్వారా త్యాగం చేయడం ద్వారా తోడ్పడ్డారని, కాగా భారత దేశం ఫక్తూన్లను "తోడేళ్ళ నోటి"కి పదిలిపెట్టిందని సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నిన్న విమర్శించారు.

భారతీయ పత్రికా విలేఖరుల బృందం ఒకటి ఆయనను, ఆయన గృహంలో కలుసుకొన్నప్పుడు 76 సంవత్సరాల వయస్సుల ఖాన్ యిలా అన్నారు: "మా ఉమ్మడి శత్రువు బ్రిటన్ అని, ఉమ్మడి లక్ష్యం స్వాతంత్ర్యాన్ని సాధించడమని భావించడంవల్ల మా ఖుదయి ఖిద్మత్‌గార్లు, గాంధిజీ స్వాతంత్ర్యోద్యమాన్ని, కాంగ్రెస్ ఉద్యమాన్ని బలపరచడం జరిగింది. కాని కాంగ్రెస్ దేశస్వాతంత్ర్యాన్ని సాధించి ఫక్తూన్లను పూర్తిగా మరచిపోయింది.

"భారతీయులు మమ్మల్ను పైకిరానియ లేదు. బ్రిటిషర్లూ రానియలేదు. నిజానికి మానవాళి చరిత్రలో ఫక్తూన్లలా అతుపాతాలకి అణగిపోయినవారు ఎవరూ లేరు.

"1947 అంటే భారత్, పాకిస్తాన్‌లకు స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరం, కాని ఫక్తూన్లకు మాత్రం దాని అర్థం నిష్కృష్టమైన బానిసతనం. ఎందుచేతనంటే ఈనాడు బ్రిటిష్ వర్గంకంటే అమానుషులని ఋజువు కాబడుతున్న వారికి మేము బానిసలుగా వున్నాము.

"బ్రిటిష్ పాలనలో ఏదో ఒక శాసనం వుండేది. మాట్లాడుకోడానికి కొంతయినా స్వేచ్ఛవుండేది. కాని పాకిస్తాన్‌లోని ప్రస్తుత ప్రభుత్వానికి హింస, దపర్జ్యమంటే మాత్రమే అపరిమితమైన విశ్వాసం వున్నది."

ఫక్తూనిస్తాన్‌ను సాధించడానికి మీ పథకమేమిటని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు బాద్‌షా ఖాన్ సమాధానమిస్తూ, యిలా అన్నారు: "అహింసాయుత మార్గాలద్వారా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోగలమని మేము భావించాము. పాకిస్తానీయులకు వారి స్వాతంత్ర్యం విషయంలో ఎలాంటిహక్కు వున్నదో మా స్వాతంత్ర్యం విషయంలో కూడా మాకూ అలాంటి హక్కే వున్నదన్న సంగతిని పాకిస్తాన్ గుర్తించేటట్లు చేయగలమనుకొన్నాము. కాని పాకిస్తాన్‌కు అర్థమయ్యేభాష హింస ఒక్కటే మని యిప్పుడిప్పుడే మాకు తెలుస్తోంది. మా ప్రజల వోటిమిని, సహనాన్ని కోల్పోతున్నారు. హింసవేపు దారితీస్తున్నారు. నేనేమి చేయగలను."

"భారతదేశం, అఫ్ఘనిస్తాన్‌లు మాకు సహాయపడితే మా స్వాతంత్ర్యాన్ని చాలా త్వరగా సాధించి వుండేవారము."

ఈదేశాలనుంచిఎలాంటిసహాయాన్నిఆశిస్తున్నారనిఅడుగగా, సాధ్యమైనసహాయాన్ని అంతటినీ ఆపేక్షిస్తున్నామని, ప్రపంచంలో ఏ ప్రభుత్వమూ కూడా అహింసాయుతం కాదని ఆయన సమాధానమిచ్చారు.

ఫక్తూన్ల భవిష్యత్తు నిర్ణయహక్కును సాధించడంలో తోడ్పడగలమన్న వాగ్దానాన్ని నెరవేర్చుకోవలసిందిగా, భారతప్రజలకు ఖాన్ విజ్ఞప్తి చేశారు.

మహాత్మాగాంధి శతజయంత్యుత్సవాల సందర్భంగా తాను భారతదేశం రావాలనుకొంటున్నానన్నారు. ఆహ్వానంపంపితే తప్పకుండా వస్తానన్నారు.

———:o:———

యుద్ధ విరమణ ఒప్పందం

గౌరవించగలమని అజ్ఞాత నాగాల హామీ

కోహిమా, ఏప్రిల్ 21: యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఖచ్చితంగా గౌరవించగలమని, చైనా, పాకిస్తాన్‌లతోపాటు విదేశాలనుంచి ఆయుధాలను దిగుమతి చేసుకోబోమని నిన్న దిమాపూర్ వర్గల్లో పాల్గొన్న అజ్ఞాత నాగా నాయకులు ప్రభుత్వానికి నిర్ద్వంద్వమైన హామీని యిచ్చారు.

నాగభూమి శాంతిపరిశీలకుల బృందం కన్వీనర్ డాక్టర్ ఎం. ఆర్‌ఎం నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ, యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి, తమ సేనలను విదేశాలకు శిక్షణకు పంపబోమని కూడా నాగానాయకులు హామీ యిచ్చినట్లు తెలిపారు.

———:o:———

మంగుళూరులో పోలీసు కాల్పులు

మంగుళూరు, ఏప్రిల్ 21: నేటి సాయంత్రం ఇక్కడ హోయిజు బజార్‌వద్ద అల్లరి మూకపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ అల్లరిమూక దహనకాండకు దిగగా, పోలీసులు కొన్నిరౌండ్లు కాల్పులు జరిపారని, కాల్పులలో ఎవరూ గాయపడలేదని అధికారయుతంగా తెలియజేయబడింది.

కర్ఫ్యూ పొడిగింపు

నేటి సాయంత్రం వరకు నగరంలో పెద సంఘటనలు జరగకపోయినా పరిస్థితి ఉద్రిక్తంగా వుంది. విన్న విధింపబడిన కర్ఫ్యూ నేటి సాయంత్రం 12 గంటల రద్దయింది.

జిల్లా మేజిస్ట్రేటు నేటినుంచి వారం రోజులపాటు కర్ఫ్యూ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాయంత్రం 6 నుంచి ఉదయం 6 వరకు కర్ఫ్యూ అమలులో వుంటుంది.



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 3 వ తేదీన హైదరాబాదులో జర్నలిస్టుల కో—ఆపరేటివ్ కాలనీకి శంకుస్థాపన చేశారు. వారితోపాటు మంత్రి శ్రీ వి. బి. రాజును కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

ఆహార సంస్థ నిర్వహణలో మార్పులు

శ్రీ కె. టి. చాండీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: వ్యవసాయంలో అభివృద్ధి, ఆహారధాన్యాల వాణిజ్యంలో స్వేచ్ఛా మార్కెటింగ్ పరిస్థితుల పునరుద్ధరణ జరిగే అవకాశాలదృష్ట్యా భారత ఆహారసంస్థ భవిష్యద్నిర్వహణ వ్యూహంలో విస్తృతమైన మార్పులు చేయవలసి వున్నదని భారత్ ఆహార సంస్థ అధ్యక్షపదవినుంచి విరమించనున్న శ్రీ కె. టి. చాండీ నేడు సూచించారు.

ఆహారసంస్థ లెవీపద్ధతిపై ఆధారపడడం కంటే బహిరంగ మార్కెట్ కొనుగోళ్లు అధికం చేయాలని, తన విక్రయాలను వ్యాపార సరళిలో నిర్వహించాలని, పెరుగుతున్న అవాంతర నిల్వలకు బడ్జెటరీ మద్దతును పెంపొందించాలని ఆయన సూచించారు.

శ్రీ చాండీ తన కార్యాలయంలో పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఆహారసంస్థగత మూడు సంవత్సరాలలోను సాధించిన అద్భుత విజయాలను గురించి వివరించడమేకాక భవిష్యత్తులో ఈ సంస్థ నిర్వహించవలసినపాత్రను గురించిన విధానసమస్యలపై తన వ్యక్తిగత అభిప్రాయాలను గురించి కూడా వివరించారు.

శ్రీ చాండీ ఈ నెలాఖరులో పదవినుంచి విరమిస్తున్నారు. తాను విధానసమస్యలపై ప్రభుత్వంతో విభేదాలవల్లకాక, వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేసినట్లు ఆయన చెప్పారు.

———:o:———

హర్యానా ఎన్నికలు

399 మంది పోటీ

చండీఘర్, ఏప్రిల్ 21: హర్యానా శాసనసభకు జరిగే సార్వత్రికపు ఎన్నికలలో తమ నామపత్రాల గడువు నిన్నటి తో ముగియడంతో యిప్పుడు 399 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు. నామినేషన్లు వేసిన 682 మందిలో 275 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకొన్నారు.

స్త్రీపాత్ర పోషణలో వేదాంతం ప్రతిభ

విజయవాడ సన్మాన సభలో ప్రశంస

విజయవాడ, ఏప్రిల్ 21: "అంతఃపురం విడిచి రంగస్థలంమీదికి రావమ్మా ఉషాసుందరీ" అని పిలిచి అప్పనించి వేషంలోవున్న శ్రీ వేదాన్తం సత్యనారాయణశర్మను యీరోజు సాయంకాలం యిక్కడ పద్మశ్రీ స్థానం నరసింహారావు సన్మానించారు. మెడలో పువ్వు మాలవైచి, చేతికి గంధం, పమిటకు పెంటు రాసి పన్నీరుచల్లి, కాశ్మీర పండితశాలువ కప్పి మృదుమధురంగా మంగళనాదం వీనులకు విందుగూర్చగా కన్నులపండువగా శ్రీ స్థానం వారు యీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో ఉపోద్ఘాతం, 'భామాకలాపం' రసవంతంగా ప్రదర్శింపబడాయి.

శ్రీ నటరాజ కళాసమితి, విజయవాడ ఆధ్వర్యాన అఖిల భారత సంగీత నాటక అకాడమీ 'ఫెలోషిప్', భారత రాష్ట్రపతి అవార్డు పొందిన శ్రీ వేదాన్తం సత్యనారాయణశర్మకు బుధవారం పెదపంజ్జ సాయిబాబాగారి గ్రంథాలయంలో గొప్పగా సన్మానం జరిగింది. పద్మశ్రీ స్థానం నరసింహారావు అధ్యక్షతవహించారు.

సన్మానసభను ప్రారంభిస్తూ శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షులు శ్రీస్థానం, సన్మానితులు శ్రీ వేదాన్తం యిద్దరు పురుషులై ఆద్వితీయంగా స్త్రీవేషధారణ చేయటమేకాక, యిద్దరు సత్యభామలుగానే ఆంధ్రుల ఆదరాభిమానాలను చూరగొన్నారు అన్నారు.

శ్రీ స్థానం నరసింహారావు ప్రసంగిస్తూ, 40 సంవత్సరాలు నాటకరంగంమీద స్వేచ్ఛగా విహరించి యిప్పుడు 66వ సంవత్సరాలు, తెరవెనక విశ్రాంతి తీసుకుంటున్నాను. అనేక సన్మానాలు పొందిన నేను మరోస్త్రీ వేషధారికి సన్మానం చేయటం నా అదృష్టం. స్త్రీవేషం వేయటమే దుర్లభం. పురుషులు స్త్రీవేషం వేసి ముమ్మార్లుతా స్త్రీగా రాణించటం గాంధర్వశక్తి, పుంటేగాని అబ్బదు అన్నారు.

ఈనాడు కళాదృష్ట్యాతో స్వార్థం పెరిగిపోయిందని, అందువల్ల రసాభాసం అవుతోందని ప్రకటించి, నేటి రంగస్థల నటీమణులలో ఆదర్శనంగాని, ఆదేశనంగాని లేకపోతున్నందుకు విచారం వెలిబుచ్చారు. అమెచ్యూరు నాటక సంఘాలకు స్త్రీపాత్రధారణ ఒక సమస్య అయిపోయిం దన్నారు. అక్కల, సమర్థులగల పురుషులు చక్కగా హావభావ నిర్మాణంచేసి [illegible] అయితేగానే స్త్రీపాత్రలు కూడాయేరు అని [illegible] కోరారు.

శ్రీ వేదాన్తం సత్యనారాయణశర్మ సమయంగా కృతజ్ఞత తెల్పుతూ, తమకు జరిగిన సన్మానాలన్నిటిలోకి యిది గొప్ప సన్మానంగా భావిస్తున్నానన్నారు. "కూచిపూడిలో పుట్టి శ్రీ చింతా కృష్ణమూర్తివద్ద నాట్యవిద్య అభ్యసించినా స్త్రీపాత్రపోషణ, హావభావ విజృంభణ అంతా శ్రీ స్థానంవారిని చూచే నేర్చుకున్నాను అన్నారు.

శ్రీ నటరాజ కళాసమితి కార్యదర్శి శ్రీ కాజ పద్మనాభరావు స్వాగతం చెప్పి, నివేదిక సమర్పించారు. పుష్కరకాలంక్రితం ప్రారంభమయిన యీ నాటకసంస్థలో ప్రస్తుతం 650 మంది సభ్యులున్నారని తెలియజేశారు. పద్మశ్రీ స్థానం వారికి, శ్రీ అక్కినేని వారికి సన్మానం చేయుగలిగా మన్నారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ వందనసమర్పణ చేశారు.

రాష్ట్ర పారిశ్రామికీకరణకు శ్వేతపత్రం తయారీ

పరిశ్రమల మంత్రి శ్రీ గురుమూర్తి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 21: ఆంధ్రప్రదేశ్ సత్వర పారిశ్రామికీకరణ విషయమై తమ శాఖ అతిత్వరలో ఒక శ్వేతపత్రం సమర్పించగలదని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

అఖిల భారత ఉత్పత్తిదారుల సంస్థ ఆంధ్రప్రదేశ్‌బోర్డు ఏర్పాటు చేసిన విందులో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ— పారిశ్రామిక సంస్థ త్వరలో నెలకొల్పబడగల దన్నారు. దీనికి అధ్యక్షునిగా ఒక సమర్థుడైన అధికారిని నియమించడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి భవిష్యత్తులో పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేసిందని శ్రీ గురుమూర్తి అన్నారు. ఆధునిక పద్ధతులు అమలు, అధునాతన పరికరాల వినియోగంద్వారా మన వ్యవసాయం విస్తృతమైనదని ఆయన అన్నారు. మన వ్యవసాయదారులు తమ మిగుళ్లను అధికంగా పరిశ్రమల స్థాపనకు వినియోగించగల రన్నారు.

వ్యవసాయదారులు, ముఖ్యంగా ధాన్యం అధికంగా పండే నాలుగు జిల్లాలలో వారు తమ మిగుళ్లను పరిశ్రమలలో పెట్టుబడి పెట్టేందుకు వీలుగా వారిని ప్రోత్సహించాలని ఈ బోర్డు సభ్యులను, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాన్య సభ్యులను ఆయన కోరారు.

నేర నిరోధక వారోత్సవాలు

విజయవాడలో ముగింపు

విజయవాడ, ఏప్రిల్ 21: జాతీయ నేర నిరోధక వారోత్సవాలు నేటి సాయంకాలం ఇక్కడ ముగిశాయి. ముగింపుసభకు విజయవాడ మునిసిపల్ ప్రత్యేకాధికారి శ్రీ మాధవరావు అధ్యక్షతవహించారు. కృష్ణాజిల్లా ఎస్.పి శ్రీ ఆర్. ప్రభాకరరావు స్వాగతం పలికి, ఈ సప్తాహంలో ప్రజలు ఎంతో సహకరించినందుకు కృతజ్ఞత తెలిపారు.

వివిధ పోటీలలో నెగ్గినవారికి శ్రీమతి లక్ష్మీ మాధవరావు బహుమతులను పంచిపెట్టారు. విజయవాడ పట్టణ డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహామూర్తి వందన సమర్పణ చేశారు.

ఆయా పోటీలలో ఈ క్రిందివారు గెలుపొందారు. సురక్షితమైన డ్రయివింగ్: ప్రొఫెషనల్ డ్రయివర్లు (1) శ్రీ అబ్దుల్ హమీద్ (2) శ్రీ కె. జాన్, (3) శ్రీ ఎస్. పంజీవరావు. సాంతకార్లవారు (పురుషులు) (1) శ్రీ జె. ఎస్. మణి, (2) ఇ. రాజగోపాల్ (స్త్రీలు): (1) డాక్టర్ కోకా రాజేశ్వరి, (2) శ్రీమతి జి. అరుణకుమారి. మోటారుసైకిళ్ళు స్కూటర్లు: (1) శ్రీ కె. రాఘవరావు (2) రవీంద్రనాథ్, ప్రత్యేక బహుమతి శ్రీ ఎస్. రాజు.

రోటరీక్లబ్ ఆధ్వర్యాన పిల్లలకు పరిశీలనలో జరిగిన పోటీలో (1) కె. జగదీశ్, (2) సి. సుగుణ, (3) వి. విజయలక్ష్మి, ట్రాఫిక్ నిబంధనలు, ఫస్ట్‌ఎయిడ్‌లో (1) వై. వి. ప్రతాప్, (2) ఎస్. భానుప్రసాద్, (3) టి. జాన్సీరాణి. వ్యాసరచనలో: (1) గనేష్ ప్రసాద్ (2) విజయశ్రీ, (3) వై. వి. ప్రతాప్ గెలుపొందారు.

జైదీప్‌సింగ్

గుజరాత్ శాసనసభలో స్వతంత్రపార్టీ నాయకునిగా ఎన్నిక

అహ్మదాబాద్, ఏప్రిల్ 21: గుజరాత్ శాసనసభలో స్వతంత్రపార్టీ నాయకుడుగా గారియా మహారాజా జైదీప్‌సింగ్ నేటిసాయంకాలం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో రాజ్యసభ ఎన్నికల సందర్భంగా గుజరాత్ స్వతంత్రపార్టీలో తలయెత్తిన సంక్షోభం సమసిపోతున్న సూచనలు కన్పిస్తున్నాయి.

పార్టీ ఉపనాయకుడుగా శ్రీ లీలాధర్ పటేల్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జాలాపురంలో హరిజనుని మృతి

ఎండ్రిన్ త్రాగడంవల్ల సంభవించినట్లు పోలీసుల వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 21: అనంతపురంజిల్లా జాలాపురానికి చెందిన గిరియప్ప అనే హరిజన యువకుడు ఏప్రిల్ 12 వ తేదీన ఎవరో కొట్టడంవల్లకాక, ఎండ్రిన్ త్రాగడంవల్ల మరణించాడని పోలీసువర్గాలవారు నేడిక్కడ తెలియజేశారు.

తాను మరియిద్దరితో కలిసి వోబులేసు అనేవ్యక్తి గృహంనుంచి ఆయిల్ యిందను విడిభాగాలను దొంగిలించినట్లు, వాటిని పరవలి గ్రామంలో గడ్డికుప్పలో దాచినట్లు గిరియప్ప ఒప్పుకొన్నాడని ఇక్కడకు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన అధికారయుతమైన వార్తవల్ల తెలియవచ్చింది. గిరియప్ప నేరాన్ని అంగీకరించడంతో వోబులేసు, మరియిద్దరు కలిసి గిరియప్పను తీసుకొని పరవలివెళ్ళి పోయిన సొమ్మగ్రిని పట్టుకొన్నారు. వోబులేసు ఈ దొంగతనం గురించి స్థానిక గ్రామాధికారికి ఫిర్యాదు చేశాడు.

మృతుని సోదరి గిరియమ్మ ఏప్రిల్ 13 న సింగనమల పోలీసుస్టేషన్‌కువెళ్ళి, వోబులేసు ప్రభృతులు తన సోదరుణ్ణి చంపివేశారని ఫిర్యాదు చేసింది. గిరియప్పను ఏప్రిల్ 12 రాత్రి వోబులేసు యింటికి తీసుకొని వెళ్ళారని, [illegible] వోబులేసు యింటికి వెళ్ళామని, గిరియప్పను క్రూరతోకొట్టి నేరం చేసినట్లు ఒప్పించబడానడం తాను చూశామని ఆమె పోలీసులకు తెలిపింది.

వోబులేసు కొడుకు వోబిరెడ్డి, మరిఇద్దరు ఏప్రిల్ 13న గిరియప్పకోసం అతడి ఇంటికి వెళ్ళారని అధికార సమాచారంలో పేర్కొనబడింది. వోబులేసు తన సోదరుణ్ణి చావకొట్టినట్లు గిరియమ్మకు తెలిసింది. గిరియప్ప ఎండ్రిన్ త్రాగి చనిపోయాడని కొందరు చెప్పినప్పటికీ, కొట్టడంవల్లనే తన సోదరుడు మరణించాడని గిరియమ్మ అనుమానిస్తోంది.

దొంగతనం ఫిర్యాదుపై ఏప్రిల్ 13 న జాలాపురానికి పోలీసు హెడ్‌కానిస్టేబుల్ వెళ్ళినప్పుడు గిరియమ్మ తన సోదరుని మరణాన్ని గురించి సిటిషన్ అందజేసింది.

పి. టి. ఐ. వార్తాసంస్థ యిలా తెలియజేస్తోంది:—

గిరియప్ప మరణానికి కారణమేమిటో తెలుసుకోనడానికి రసాయనిక మార్పుల పరిశీలకుని నివేదికకోసం పోలీసులు ఎదురుచూస్తున్నారు. మృతునిదేహంపైనగాని, లోనగాని ఎలాంటి గాయాలు లేనట్లు శవపరీక్షవల్ల తేలింది. శవాన్ని పరీక్షించిన సబ్‌ఇన్‌స్పెక్టర్‌కు కూడా మృతుని శరీరంపై ఎలాంటి గాయాలు కన్పించలేదు.

తన సోదరుణ్ణి బలవంతంగా ఒక తోటలోకి తీసుకొనిపోయారని, ఆతడి చేతికి 'ఏదో ఒక వస్తువును' యివ్వడం జరిగిందని, మృతుని సోదరి పోలీసులకు చెప్పింది.

———:o:———

దేశంలో మానసిక స్వాతంత్ర్యం

మొరార్జీ ప్రకటన

జమ్మూ, ఏప్రిల్ 21: బ్రిటిషర్లనాటి రోజులే బాపుండేవన్న అభిప్రాయాన్ని పట్టుకొని వ్రేళ్ళాడే వారి వైఖరిని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ ని తంగా విమర్శించారు.

ఆత్మగౌరవంగల ఏ వ్యక్తి కూడా పైదృష్టితో ఆలోచించడని ఆయన అన్నారు.

జమ్మూ — కాశ్మీర్ విశ్వవిద్యాలయం, జమ్మూ విభాగం మూడవ స్నాతకోత్సవసభలో శ్రీ మొరార్జీ స్నాతకోపన్యాసం చేస్తూ, మనం యిప్పుడు భవుతికమైన స్వాతంత్ర్యాన్ని సంపాదించామని, మానసిక స్వాతంత్ర్యాన్ని సంపాదించవలసి వున్నదని అన్నారు.

దేశపురోగతి స్తంభించిపోయిందంటూ, కొందరు చేస్తున్న విమర్శల గురించి ప్రస్తావిస్తూ, అలా విమర్శిస్తున్నవారు చరిత్రను విస్మరిస్తున్నారని ఆయన అన్నారు.

జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రం గురించి మాట్లాడుతూ, స్వతంత్రరాష్ట్రంగావుండాలి, లేదా పాకిస్తాన్‌కు వెళ్ళాలి అన్న రాష్ట్రం అభీష్టం విషయంలో తాము ఎన్నడూ జోక్యం చేసుకోలే దన్నారు. కాగా పాకిస్తాన్ బలవంతపు ఆక్రమణద్వారాకాక గొడవలు పుట్టించడంద్వారా ఈ రాష్ట్రంపట్ల తన ప్రేమను వ్యక్తం చేయడానికి తొందరపడిందన్నారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను, తూర్పు పాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్లు జనరల్ మహ్మద్ మూసా, శ్రీ అబ్దుల్ మొనెంఖాన్‌లను సోవియట్ యూనియన్ సందర్శించవలసిందిగా ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఆహ్వానించారని పాకిస్తాన్ రేడియో నేటిరాత్రి వెల్లడించింది. ఈ ఆహ్వానాలను ఆమోదించడం జరిగినట్లు కూడా తెలిపింది.

వేలిరకం అరటి పండ్ల ఉత్పత్తి

పశ్చిమగోదావరి జిల్లా రైతు ప్రతిభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరిజిల్లా పెట్రపోలం గ్రామానికిచెందిన శ్రీ పేరిచర్ల భాస్కరరాజు అనే రైతు దేశంలోని అరటిపండ్ల రకాలలో ఉత్తమమైనదని "భాస్కరకేలా" అనే కొత్త రకం అరటిపండ్లను పండించారు. స్వర్ణచ్ఛాయలో వుండే ఈ అరటిపండ్లు విగతా రకాలన్నింటికంటే పెద్దవిగా వున్నాయి. వాటికంటే ఎక్కువ రుచిగా కూడా వున్నాయి. ప్రసిద్ధిచెందిన అరటిపండ్లరకాలైన చక్రకేళి, అమృతపాణి, రస్తాలి, హరిజల్ వంటి నాటిని తెలివిగా మిశ్రమంచేసి ఈ రకం పండ్లను ఉత్పత్తి చేశారు. వీటికి ప్రత్యేకమైన సువాసన కూడా వున్నది. దీనిని రుచి చూసిన కొందరు విదేశ నిపుణులు ఇది చాలా అద్భుతమైన ఫలమని పేర్కొన్నారు. పరిమాణంలోను, ప్రమాణంలోను కూడా ఉత్తమ రకాలుగా పేర్కొనే కేరళకు చెందిన 'నేంద్రం' అరటిపండ్లతో వీటిని పోల్చవచ్చునని, ఈ రకంగెల దిగుబడి ఎక్కువ కూడానని కనుగొనబడింది.

భారత్-పాక్‌ల మధ్య చర్చలు మళ్లీ ప్రారంభంకాగల అవకాశం

అయూబ్ ఇందిరాగాంధీలతో రష్యాప్రధాని సమావేశం దృష్ట్యా అభిజ్ఞుల ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తోను, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోను జరిపిన చర్చలు, ఉభయ దేశాలమధ్య విభేదాల పరిష్కారంకోసం ఫలప్రదమైన చర్చల పునఃప్రారంభానికి కొత్త ప్రయత్నాలు జరగగలవన్న ఆశాభావం కలిగిస్తున్నవి.

భారత్‌తో మామూలు సంబంధాలు నెలకొల్పుకునే విషయంలో పాకిస్తాన్ పరిమిత మైన ధోరణిని ప్రదర్శించవచ్చునని అభిజ్ఞవర్గాలవా రన్నారు. ఉభయదేశాలమధ్య విమాన సర్వీసులు పునరుద్ధరింపబడే విషయమై చర్చలు జరపాలని తాను లోగడ చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ పునరుద్ధరించవచ్చునని ఈ వర్గాలవారు భావిస్తున్నారు.

మామూలు సంబంధాలు నెలకొల్పే విషయంలో ఈ పరిమిత వైఖరి, ఉభయదేశాల మధ్య వాణిజ్యసంబంధాల పునరుద్ధరణకు వీలుగా విస్తరింపబడవచ్చునని కూడా వీరు అనుకొంటున్నారు.

ఈ వాణిజ్యసంబంధాల పునరుద్ధరణకు తన నిర్ణయాన్ని భారత్ ఏకపక్షంగా ఇదివరకే ప్రకటించిందికాని, పాకిస్తాన్‌నుంచి ఎలాంటి సమాధానం రాలేదు.

అయితే భారత్—పాకిస్తాన్ సంబంధాలు మామూలుస్థితికివచ్చే విషయంలో ఆకస్మికమైన ప్రగతి ఏదీ సంభవం కాదని, ఇది దఫదఫాలుగా క్రమేణా జరగవలసినది అని, ఒక రంగంలో విజయం ఇతర సమస్యల పరిష్కారానికి దారితీయవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

రావల్పిండిలో సోవియట్ ప్రధాని పర్యటనపై తన మదింపును అందజేసేందుకు పాకిస్తాన్‌లో భారత్ హైకమిషనర్ శ్రీ సేన్ కొద్ది రోజులలో ఇక్కడకు వస్తున్నారు. భారత ప్రభుత్వం ఆదేశంపై ఆయన ఢిల్లీ వస్తున్నారు.

భారత్—పాకిస్తాన్ సంబంధాలు ఒక ప్రత్యేకవర్గానికి చెందినవని సోవియట్ ప్రధాని భావిస్తున్న కారణంగా శ్రీ కోసిగిన్ న్యూఢిల్లీలో కొద్దిసేపు ఆగడానికి ప్రాముఖ్యత గలదని అభిజ్ఞవర్గాలవా రంటున్నారు. సోవియట్ యూనియన్‌కు మరే ఇతరదేశాలతోనైనా సంబంధాలవృద్ధివల్ల భారత్—సోవియట్ మైత్రికి విఘాతం కలుగబోదని శ్రీ కోసిగిన్ శ్రీమతి ఇందిరాగాంధికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

భారత్—పాకిస్తాన్ సంబంధాలు: ప్రోద్బలసూచన

మాస్కో, ఏప్రిల్ 21: భారత్—పాకిస్తాన్ సంబంధాలు మెరుగుపడడం ఉభయదేశాల ప్రజల శ్రేయస్సుకు ప్రధానమని, దీని వల్ల "సామ్రాజ్యవాదశక్తులు భారత్—పాకిస్తాన్‌లమధ్య శత్రుత్వంవల్ల ప్రయోజనం పొందగోరే ఆధిపత్యకాంక్షగల శక్తులకు పెద్ద దెబ్బ" కాగలదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నేడు పేర్కొన్నది.

పాక్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ కరాచీనుంచి మాస్కో తిరిగి వెడుతూ, దారిలో న్యూఢిల్లీలో కొంతసేపు ఆగి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో చర్చలు జరిపిన విషయాన్ని పాకిస్తాన్ రేడియో నేటిరాత్రి తన ప్రసారాలన్నింటిలోనూ ప్రముఖంగా ప్రస్తావించింది.

తాష్కెంట్ ఒప్పందపు స్ఫూర్తి వల్ల భారత్—పాకిస్తాన్ సంబంధాలు మెరుగుపడాలని రష్యా వాంఛిస్తున్నదనీ, అయితే సామరస్య సాధనకు రష్యా కొత్తచర్య లేవీ ప్రతిపాదించలేదని శ్రీ కోసిగిన్ చేసిన వ్యాఖ్యానాలను పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది.

మార్షల్ అయూబ్‌ఖాన్, శ్రీమతిఇందిరాగాంధిల మధ్య మళ్లీ చర్చలు జరగాలని కూడా రష్యా ప్రతిపాదించలేదని, ఇది ఆ ఉభయ నాయకులు నిర్ణయించుకొనవలసిన విషయమని కూడా శ్రీ కోసిగిన్ అన్నారని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

శ్రీ కోసిగిన్ జూస్తా

[illegible] న్యూఢిల్లీలో [illegible] ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ నేడు మాస్కో తిరిగి వెళ్ళారు.

హైదరాబాద్ సూపర్ బజార్లో చౌక ఆహారం అమ్మకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21: హైద్రాబాద్ సూపర్‌బజార్ నిన్న చౌక ఆహారపు పొట్లాల అమ్మకం ప్రారంభించింది. ఈ అమ్మకం ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటలవరకు జరుగుతుంది.

ఈ పొట్లాలలో ఒక దాంట్లో పెరుగన్నం, రెండవదాంట్లో సాంబారన్నం ఉంటాయి. వీటిధర వరుసగా 20 పైసలు, 30 పైసలు ఉంటుంది.

ఈ ఈ పొట్లాలను ఆర్మీ ఆరుబయటి హోటల్‌కు కేంద్ర ఆహారమంత్రిత్వశాఖ, సివిలియన్ వర్క్స్ సంఘాల డైరెక్టర్ శ్రీ ఎ. బి. ఎల్. మాథుర్ నిన్న ప్రారంభోత్సవం చేశారు. పొట్లాల అమ్మకాలను కూడా ఆయనే ప్రారంభించారు.

శ్రీ మాథుర్ విలేఖరులతో మాట్లాడుతూ, విజయవంతంగా నడుస్తున్నందుకు హైద్రాబాద్ సూపర్‌బజార్‌ను అభినందిస్తున్నానని తెలిపారు.

శ్రీ ఎం. ఎస్. థాకర్ రాజీనామా

లైసెన్సు సంఘం అధ్యక్షుడు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: లైసెన్సు వ్యవహారాల పరిశీలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. థాకర్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చారు.

శ్రీ థాకర్ రేపు ఉదయం పారిశ్రామిక అభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్‌ను కలుసుకొంటారు.

కృష్ణనగర్, ఏప్రిల్ 21: పశ్చిమబెంగాల్ పోలీసుస్టేషన్ పరిధులలోని బారాజమాలో ఫిబ్రవరి 26న పోలీసులు జరిపిన కాల్పులు అవాంఛనీయము, అన్యాయము అని ఆ కాల్పుల గురించి దర్యాప్తు జరిపిన జిల్లామేజిస్ట్రేటు శ్రీ ఎ. కె. ముఖర్జీ తన నివేదికలో పేర్కొన్నారు.

చిన్నతరహా పారిశ్రామిక వేత్తలకు శిక్షణ సౌకర్యములు

సెరామిక్స్(సిరామిక్స్) యందు ఉచిత శిక్షణ కోర్సు చిన్నతరహా పారిశ్రామికవేత

గంటల పంచాంగం

శ్రీ శ్రీకరనామ సం. చైత్ర బ. ఏకాదశి: 1968 సం. ఏప్రిల్ 23 మంగళవారం మంగ: ఏకాదశి: ప. 1.14, తదిపరి: ప. 9.46, వర్జ్యం: సా. 4.40 మొదలు 6.24 వరకు.

1968 సం. ఏప్రిల్ 24 బుధవారం బుధ: ద్వాదశి: ప. 2.35, పూ. భా. ప. 11.39, వర్జ్యం: రా. 10.11 మొదలు 11.56 వరకు

ఆంధ్రపత్రిక

ఓరుచేయని యొనరించిన
పరపర యప్రియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మప్రభముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ శ్రీకరనామ సం, చైత్ర బ. ఏకాదశి
మంగళవారం

రష్యా—పాకిస్తాన్—భారత దేశం

—:o:—

సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ పాకిస్తాన్‌లో తమ నాలుగు రోజుల పర్యటనను ముగించుకొని భారత దేశం మీదుగా రష్యాకు తిరిగి వెళ్లిపోయారు. భారత్‌కు వచ్చినప్పుడు ఢిల్లీలో కొంతసేపు ఆగి శ్రీమతి గాంధీతో మంతనాలు సాగించారు. పాకిస్తాన్‌లో పర్యటన ముగించుకొన్న వెంటనే ఢిల్లీకివచ్చి ఈ మంతనాలను ఆయన సాగించిఉన్నందు వల్ల వానికి ఒక విశిష్ట ప్రాముఖ్యం ఏర్పడుతున్నది.

సోవియట్ రష్యా అటు పాకిస్తాన్‌తోను, ఇటు భారత దేశంతోను మైత్రిని కొనసాగిస్తున్నది. భారత దేశంతో మైత్రి మొదటి నుంచి కొనసాగుతున్నా పాకిస్తాన్‌తో మైత్రిని సాగించడం ఇటీవలనే రష్యా ప్రారంభించింది. ఇది చూచి, పాకిస్తాన్ నాగిస్తూ ఉన్న ప్రచారం సంగతి చూచి కొందరు పరిశీలకులు అసలు తాష్కెంట్ తత్వం అన్నది మిగిలి ఉన్నదా అని అనుమానపడుతూ వచ్చారంటే, అందువల్ల ఎవరికీ ఆశ్చర్యం కూడా కలుగ లేదు.

భారత దేశం పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలు నెలకొనడం ఈ ఉభయ దేశాలకే గాక ఆసియాకు ప్రపంచానికి గూడా శ్రేయస్కరం అయిన విషయం. కాని ఏ కారణం వలన లేక ఏ కారణాల వలన అయితేనేమి, అది అంతిగా సాధ్యం కావడం లేదు. ఎవరికి వారు మాత్రం ఈ సత్సంబంధాలను గురించి మాట్లాడుతూనే ఉంటారు. రష్యా పాకిస్తాన్ సమష్టి ప్రకటనలో గూడా ఈ విషయం ఉంది. కాబట్టి ఒక ప్రశ్న ఉదయిస్తున్నది. ఈ సత్సంబంధాలు నెలకొనడానికి, లేక అందుకోసం ప్రయత్నం ప్రారంభం కావడానికి ఆటంకం ఏమిటి అన్నదే ఆ ప్రశ్న.

శ్రీ కోసిగిన్ అయితే అంగీకరించడంలేదుగాని ఆయన పాకిస్తాన్ అధ్యక్షునితో మంతనాలు సాగించి భారత్‌కువచ్చి ప్రధాని శ్రీమతి గాంధీతో మంతనాలు సాగించిన పద్ధతిని చూచి ఈ ఉభయ దేశాల మధ్యను సత్సంబంధసాధనకు ఆయన ఏదోకొత్త యత్నం ఆరంభించారేమోనని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. నిజానికి తాష్కెంట్ ఒప్పందంలో చెప్పబడిఉన్న పద్ధతిని అనుసరించి ఏనిజరిగితే ఇటు వంటి ప్రయత్నాలు ఏమీ అక్కర లేదు. ఆ పని అనుకున్నట్లు జరగడం లేదుగనుకనే ఇప్పుడు కొంత ప్రయత్నం అవసరం అవుతున్నది. ఇప్పుడు శ్రీ కోసిగిన్ అటువంటి ప్రయత్నం ఏమన్నా చేస్తున్నారా? చెప్పలేము.

పాకిస్తాన్‌తో సత్సంబంధాలకు భారత దేశం ఎప్పుడూ సిద్ధంగానే ఉంది. ఈ విషయాన్ని భారత ప్రధాని అనేక సందర్భాలలో స్పష్టం చేసి ఉన్నారు. మరి పాకిస్తాన్ వైఖరి కూడా ఇదేవిధంగా ఉన్నదా? ఆ వైఖరియొక్క ఆచూకీరష్యా ప్రధానికి ఏమన్నా అంతుపట్టిందా? అంతుపట్టిన పక్షంలో దాని స్వరూపం ఏమిటి? ఈ విషయాలు తేలవలసి ఉన్నాయి. ఢిల్లీలో జరిపిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో శ్రీ కోసిగిన్ ఒక మాటఅన్నారు. భారత పాకిస్తాన్ నాయకుల ముఖాముఖి మంతనాలకు దిగాలంటే. అది వారి ఇష్టాన్నిబట్టి జరగవలసి ఉంటుంది అన్నది ఆ మాటల తాత్పర్యంగాఉంది. ఈ మాటలలో పైకి కనిపించేదానికన్నా, విశిష్టమైన అర్థం ఏమన్నా ఉన్నదా? సమష్టి ప్రకటనలో భారత పాక్ సంబంధాలను గురించి అధికంగా ఒత్తిపలకబడి ఉన్న సంబంధాన్నిబట్టిచూస్తే, ఆ మాటలలో కొంత విశేషం ఉన్నదనేఅనుకోవలసివస్తున్నది.

కినిపిస్తూ, చైనాకు ఎక్కువగాను రష్యాకు అపోవిధంగాను సన్నిహితం అవుతున్నదన్నా అందుకు కూడా ఇదే కారణం.

ఈ విషయాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడుగాని రష్యా పాకిస్తాన్ సంబంధాలకు, రష్యా భారత దేశం సంబంధాలకు, తదితర దేశాలతో భారత పాకిస్తాన్‌లకు ఉండుకొని ఉన్న సంబంధాలు అర్థంకావు. అప్పుడుగాని పాకిస్తాన్‌లో కోసిగిన్ పర్యటనకు, ఆ అనంతరం వెలువడిన సమష్టి ప్రకటనకు, న్యూఢిల్లీలో శ్రీ కోసిగిన్ జరిపిఉన్న చర్చలకు నడుమఉన్న శృతి సూత్రం విశేషం కాదు.

శ్రీ కోసిగిన్ పర్యటన అనంతరం వెలువడిన ప్రకటనలో భారత దేశం పాకిస్తాన్ సంబంధాల విషయము, భారత ఉపఖండంలో శాంతి విషయము, భారత దేశానికి చిక్కు ప్రశ్నగా ఉన్న అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ సమాధానం విషయము ప్రస్తావితాలై ఉన్నాయి. శ్రీ కోసిగిన్‌తో జరిపిఉన్న మంతనాలలో భారత దేశానికి రష్యా చేస్తున్న ఆర్థికేతర సహాయం విషయం గూడా ప్రస్తావనకు వచ్చి ఉన్నట్లు చెప్పబడుతున్నది. సమష్టి ప్రకటనలో కాశ్మీర్ ప్రస్తావన ప్రత్యక్షంగా లేదని గాని భారత దేశం పాకిస్తాన్‌ల మధ్య అన్ని రకాల తీరని వివాదాలు తాష్కెంట్ తత్వపద్ధతిని పరిష్కారం చేసుకోవాలన్న విషయం ఒకటి చెప్పబడి ఉన్నది. ఈ "తీరని వివాదాలు" అన్న పదంలో కాశ్మీర్ వ్యవహారం కూడా ఇమిడి ఉన్నదేమోచెప్పలేము. కాని పాకిస్తాన్ మాత్రం తాష్కెంట్ సమావేశం అనంతరం నుంచి ఇంతవరకు ఈ వ్యవహారాన్నే ప్రధాన విషయం చేసి వ్యవహరిస్తున్నది. ఇది చూచి, పాకిస్తాన్ నాగిస్తూ ఉన్న ప్రచారం సంగతి చూచి కొందరు పరిశీలకులు అసలు తాష్కెంట్ తత్వం అన్నది మిగిలి ఉన్నదా అని అనుమానపడుతూ వచ్చారంటే, అందువల్ల ఎవరికీ ఆశ్చర్యం కూడా కలుగ లేదు.

భారత దేశం పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాలు నెలకొనడం ఈ ఉభయ దేశాలకే గాక ఆసియాకు ప్రపంచానికి గూడా శ్రేయస్కరం అయిన విషయం. కాని ఏ కారణం వలన లేక ఏ కారణాల వలన అయితేనేమి, అది అంతిగా సాధ్యం కావడం లేదు. ఎవరికి వారు మాత్రం ఈ సత్సంబంధాలను గురించి మాట్లాడుతూనే ఉంటారు. రష్యా పాకిస్తాన్ సమష్టి ప్రకటనలో గూడా ఈ విషయం ఉంది. కాబట్టి ఒక ప్రశ్న ఉదయిస్తున్నది. ఈ సత్సంబంధాలు నెలకొనడానికి, లేక అందుకోసం ప్రయత్నం ప్రారంభం కావడానికి ఆటంకం ఏమిటి అన్నదే ఆ ప్రశ్న.

శ్రీ కోసిగిన్ అయితే అంగీకరించడంలేదుగాని ఆయన పాకిస్తాన్ అధ్యక్షునితో మంతనాలు సాగించి భారత్‌కువచ్చి ప్రధాని శ్రీమతి గాంధీతో మంతనాలు సాగించిన పద్ధతిని చూచి ఈ ఉభయ దేశాల మధ్యను సత్సంబంధసాధనకు ఆయన ఏదోకొత్త యత్నం ఆరంభించారేమోనని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. నిజానికి తాష్కెంట్ ఒప్పందంలో చెప్పబడిఉన్న పద్ధతిని అనుసరించి ఏనిజరిగితే ఇటు ఉన్నదనేఅనుకోవలసివస్తున్నది.

సింహావలోకనం:

ఇతరదేశాలతో సంబంధాలు: భారత వైఖరిలో మార్పు

రష్యా నాయకులు టర్కీనుండి ఇరాన్‌వరకు పర్యటనలు జరిపారు. ఇప్పుడిప్పుడే వారు పాకిస్తాన్‌కు కూడా వెళ్లివచ్చారు. ప్రపంచ రాజ్యాలు 1950–60 దశాబ్దంలోని తమ కలహాలను మరిచిపోతున్నాయనే స్పష్టమైన నీతిని ఈ ప్రయాణాలు చాటుతున్నాయి. పాత స్నేహాలు సమసిపోతున్నాయి. కొత్త స్నేహాలు ఏర్పడుతున్నాయి. దీనితో అంతర్జాతీయ రంగం గుర్తుపట్టలేనంతగా మారిపోతున్నది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ఇతర దేశాల నిర్ణేతలు ఈ సూచనలను గమనించకపోలేదు. కాని దేశ ప్రజలకు ఆత్మవిశ్వాసం కొరవడి వున్నది. ఇది విధాన నిర్ణేతలకు అవరోధంగా ఉన్నది.

కొత్త సంబంధాలను ఏర్పరచుకోవాలంటే ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవసరం. అయితే కచ్చితపు లేక నార్కొండం వంటి గోటితో పోయే విషయాలను సైతం గొడ్డలి దాకా తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారు. అదీ సింహళం, బర్మా వంటి మిత్రరాజ్యాలలో పెద్ద తగాదా తెచ్చుకోవటానికి చూస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో కొత్త సంబంధాలను ఏర్పరచుకోవటం చాలా కష్టం. ప్రతిపక్షాల ప్రతినిధులు అందరి లక్ష్యం ఒక్కటే. ఆ ప్రతినిధి శ్రీ బాల్‌రాజుమధోక్ కావచ్చును లేక శ్రీ జార్జి ఫెర్నాండెజు కావచ్చును. శ్రీ ఎస్. ఎస్. ద్వివేది కావచ్చును లేక శ్రీ ఎస్. కందప్పన్ కావచ్చును. పొరుగుదేశాలతో సత్సంబంధాలను పెంపొందించుకోవటానికి భారత దేశం ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల ప్రతినిధులు తమ ఉపాయాలు ఈ కృషికి ఎంత మేలు కలిగించినప్పటికీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నారు.

వీరు సంకుచిత దృక్పథంతో దేశభక్తిని ప్రదర్శిస్తున్నారు. ఆ పేరిని జనాభిప్రాయం కష్టమిస్తున్నదన్న, సమర్థిస్తున్నదన్నా అందుకు కారణం ఉన్నది. 1962వ సంవత్సరంలో సంభవించిన వోటమిని ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేకుండా వున్నారు. పరాభవం వల్ల తాము తక్కువ అనే భావం (ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్) ఏర్పడినప్పుడు దేశానికి లేకుండా ఇరాన్ తనంతట తాను తన జాతీయ ప్రయోజనాలను చూసుకోవాలని కోరుతున్నది. అటువంటి సామర్థ్యం తనకు ఉన్నట్టు నిరూపించుకోవాలను కుంటున్నది.

రష్యా ఆయుధ సరఫరా ఒప్పందం జరిగిన కొన్ని నెలల్లోనే ఇరాన్ చక్రవర్తి మరో ఒప్పందాన్ని సాధించారు. ఆయన, 1967 ఆగస్టులో అమెరికాను సందర్శించారు. అప్పుడు ఆయన అప్పట్లో పశ్చిమ ఆసియాలో ఉన్న విమానాలన్నిటి కన్నా అధునాతనమైన ఎఫ్—4 ఫాంటమ్ బాంబర్లను రెండు స్క్వాడ్రన్లు, తనకు యివ్వాలని అమెరికా అధికారులను వేధించారు. షా బహుముఖమైన కొత్త దోరణిని అవలంబించారు. ఆ దోరణి యొక్క విజయాన్ని ఇది ధృవపరిచింది. ఇరాన్‌కు చేరుకున్న వెంటనే ఆయన తన స్వతంత్ర దోరణిని ప్రదర్శిస్తూ 'అలీనరమూ, సహేతుకమూ' అయిన పక్షంలో తాను మరికొన్ని ఆయుధాలను రష్యాను అడగటానికి సిద్ధమే అని చెప్పారు. ఇరాన్ తన పాత బంధాలను త్రెంచుకున్నదనేది స్పష్టమే. ఇరాన్‌కు ఇంకా ప్రత్యేక సదుపాయాలతో అమెరికా సహాయం అక్కర్లేదు. అదే ఈ తెగతెంపులకు కారణం.

ఈ కొత్త పరిస్థితిలో పాకిస్తాన్‌తో ప్రత్యేక సంబంధాలను కలిగివుండాల్సిన అవసరం కాని, అమెరికాకు కట్టుబడి వుండాల్సిన అవసరంకాని ఇరాన్‌కు అంతగా లేదు. దీనికి తోడు టెహరాన్, ఇస్లామాబాద్ మధ్య ఉదాసీనత ఏర్పడటానికి రెండు ప్రత్యేక కారణాలు ఉన్నాయి. మొదటిది, అరబ్బులతో చెలిమి చేసుకోవటానికి అధ్యక్షుడు ఆయూబ్ ప్రయత్నిస్తున్నారు. దానివల్ల ఆయన టెహరాన్‌లో ఎటువంటి ప్రయోజనాన్నీ సంపాదించ లేకపోతున్నారు. ఆయూబ్ తన అత్యంత కథరో అధ్యక్షుడు నాసర్ పాడగురులైన ముస్లిం నాయకులలో ఒకరు అని వ్రాశారు. ఆ విషయాన్ని గురించి ఇరాన్‌లోని వార్తా పత్రికలు ఘాటుగా వ్రాశాయి. ఆర్. సి. డి. (ఇరాన్, టర్కీ, పాకిస్తాన్‌ల మధ్య ఆర్థిక సహకారానికి జరిగిన త్రిముఖ ఒప్పందం) ఆధ్వర్యంలో జాత్రా నెలలో కాస్పియన్ ఒడ్డున రాంసర్‌వద్ద మూడురోజుల సమావేశం ఒకటి జరిగింది. ఆ సమావేశంలో ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా అరబ్బులకు మద్దతు యివ్వటంలో నెమ్మదిగా వ్యవహరించాలని షా అధ్యక్షుడు ఆయూబ్‌కు విజ్ఞప్తి చేసిన నట్టు కూడా నిదర్శనం కనబడుతున్నది.

రెండవది, 1780—90 దశాబ్దంలో బ్రిటిష్‌వారు రాకముందు బహ్రెయిన్ ప్రాంతం ఇరాన్ సరిహద్దులలో ఉండేదని, ఆ ప్రాంతం ఇరాన్‌దే అని అంటున్నది. ఆ వాదాన్ని సమర్థించటానికి పాకిస్తాన్ ఇచ్చగించటం లేదు. ఇది షాకు ఆశాభంగాన్ని కలిగించింది. ఇరాన్ వాదాన్ని సౌదీఅరేబియా గట్టిగా సవాలు చేస్తున్నది. సౌదీఅరేబియాకు ఇరాక్, కువైట్, చివరకు సమైక్య అరబ్ రిపబ్లిక్ సైతం మద్దతును యిస్తున్నాయి. ఇది పాకిస్తాన్‌కు ఎవరి పక్షం వహించాలో తేల్చుకోలేని గడ్డు సమస్యగా ఉన్నది. టెహరాన్‌లోని ఆయూబ్ రాయబారి శ్రీ తయాబ్ హుస్సేన్ అవివేకంగా ప్రవర్తించారు. ఆయన బహిరంగంగా ఇరాన్ వాదాన్ని సమర్థిస్తూ మాట్లాడారు. ఇస్లామాబాదుకు ఆయనను వెంటనే పిలిపించుకోవాల్సి వచ్చింది. కాశ్మీరు వ్యవహారంలో ఇరాన్ పాకిస్తాన్‌కు మద్దతు యిచ్చింది. పాకిస్తాన్ బదులు తీర్చుకోలేక పోయినట్టు ఈ ఉదంతం బైట పెట్టింది.

రష్యా సహాయంతో ఇరాన్‌లో ఒక ఉక్కు మిల్లు ఏర్పాటు చేయబడుతున్నది. ఆ మిల్లు, శంకుస్థాపన సమయంలో మాట్లాడుతూ షా 'మిత్రుత' మిత్రులు ప్రపంచ వ్యాప్తంగా తాము ఆశించే ప్రయోజనాలను మన్నించని పక్షంలో, ముఖ్యంగా పర్షియన్ సింధుశాఖలో తమకున్న ఆసక్తిని మన్నించని పక్షంలో వారి యెడం తాము కూడా అదే విధంగా నడుచుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఇంకా స్పష్టంగా విప్పి చెబుతూ "వారి ఆప్యాయకరమైన చూపు, చిరునవ్వు చూసి మేము మనస్ఫూర్తిగా 'స్నేహం చేయలేం" అని ఆయన తెల్పారు.

ఇరాన్, పాకిస్తాన్‌ల మధ్య తగాదా పెరిగిపోతున్నది. ఇది న్యూఢిల్లీ, టెహరాన్‌ల మధ్య సత్సంబంధాలను ఏర్పరచుకోవటానికి సంతృప్తికరమైన ప్రాతిపదిక కాజాలదు. ఒకదేశం మరొకదేశానికి మరీ ఎక్కువగా కట్టుబడి వుండేట్టు చేసే విధానాల పట్ల అనుమానాలు రేకెత్తటం ఎంతో మంచి విషయం. ఇరాన్, పాకిస్తాన్ల తగాదా ఈ అనుమానాలను ఎంత మేరకు పెంపొందిస్తున్నదో అంతవరకు దీనిని మెచ్చుకోవాల్సిందే. వివిధ దేశాలతో తుల్యమైన సంబంధాలను ఏర్పరచుకోవటానికి ప్రోత్సాహం యిస్తున్నందుకు దీనిని మెచ్చుకోవాలి.

ఇటువంటిదే సంభవించటం ప్రారంభమైంది. ఇక్కడ కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి. జనవరి ఆఖరున ఇరాన్ చక్రవర్తి కొద్దిసేపు న్యూఢిల్లీలో ఆగారు. ఆయన ఈ శీతాకాలం మళ్ళా ఇక్కడకు వచ్చి మద్రాసు తైలశుద్ధి కర్మాగారానికి ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ కర్మాగారంలో నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీకి భాగం ఉన్నది. ఇరాన్ బలాల సిబ్బంది నాయకుడు కొద్ది వారాల క్రితం భారత్‌ను సందర్శించారు. ఇది కూడా గమనార్హమైనదే.

ఇటువంటి చూస్తే శ్రీ అశోక మెహతా ఇటీవలే ఇరాన్‌ను సందర్శించి ఉభయదేశాలు ఆర్థికంగా మరికొంత సహాయం చేసుకునే అవకాశాలను గురించి చర్చించారు. ఇరాన్ అమ్మే వస్తువులకు భారత్‌లో పెద్ద మార్కెట్టుఉన్నది. ఆ వస్తువులు నూడి తైలం, లిక్విడ్ అమ్మోనియా, గంధకం, ఇనుములేని ఖనిజాలు. ఇప్పటికే ఇరాన్‌నుండి భారత్‌కు అరవై లక్షల టన్నుల నూడి తైలం వస్తున్నది. ఇంత ఎక్కువగా తైలాన్ని సరఫరా చేస్తున్న దేశం ఇది ఒక్కటే.

యావత్ప్రపంచం ఇరాన్ నుండి చమురును కొనుక్కొంటున్నది. కాని ఇరాన్ చమురునుండి తయారు చేయబడిన వస్తువులను కూడా అమ్మాలనుకుంటున్నది. ఇందుకు ఒప్పందం జరిగితే ఇరాన్ దానికి ప్రత్యేకమైన విలువను యిస్తుంది. ఇరాన్‌లో కొత్తగా ఏర్పడ్డ జాతీయ కంపెనీలు (ఇరాన్‌లో పనిచేసే అంతర్జాతీయ కంపెనీలు వేరే) తయారు చేసే వస్తువులకు నమ్మకమైన, పెద్ద మార్కెట్టును సంపాదించటానికి షా అర్రుత పడుతున్నారు. ప్రపంచంలోని ఈ భాగంలో ఇంకో దేశంతోనన్నా భారతదేశంతో సహకారానికి పరిధి ఎక్కువగా ఉన్నది.

క్రిందిటి నెలలో శ్రీ మెహతా, ఆయన అధికారుల బృందం టెహరాన్‌లో చర్చలు జరిపారు. అప్పుడు 'ఎగువ ప్రవాహం'లోను 'దిగువ ప్రవాహం'లోను సమిష్టికృషి జరిపే ఉద్దేశం ఇరానియన్ ప్రభుత్వానికి ఉన్నట్టు వారికి తెలిసింది. ఈ సందర్భంలో ప్రవాహం అన్నది తైలం. ఎగువ మార్కెట్లలో చమురు ఉన్న కొత్త ప్రాంతాలను సమిష్టిగా అన్వేషించటంలోను, అభివృద్ధి పరచటంలోను, దిగువ మార్కెట్లలో చమురును అమ్మోనియా, పెట్రోకెమికల్ వస్తువులుగా తయారు చేయటంలోను ఇరాన్‌కు ఆసక్తి ఉన్నది.

'ఎగువ ప్రవాహం' ఒప్పందం ఇప్పటికే ఉన్నది. పర్షియన్ సింధుశాఖ ఇరానియన్ భాగంలోని తీర ప్రాంతాలలో చమురును అన్వేషించడానికి భారతదేశం ఇటాలియన్, అమెరికన్ ప్రయివేటు కంపెనీలతో చేరింది. ఇంతవరకు నాలుగు బావులను త్రవ్వారు. వాటిలో ఒకదానిలో చమురు కనబడింది. ఏడైలక్షల టన్నులనుండి 75 లక్షలటన్నుల వరకు నూడి తైలం లభిస్తుందని అంచనా. ఈ ప్రాజెక్టులో భారతదేశం రు 14.5 కోట్లను పెట్టింది. ఈ చమురులో ఆరోవంతు భారత్‌కు రావాలి. ఈ అభ్యాసం పూర్తికావటంతోనే భారత్ బహుశా రష్యా సహకారంతో కొత్త ప్రాంతాలలో చమురు అన్వేషణ జరపటానికి ముందుకు రావచ్చును. ఇప్పుడు ఇటువంటి ఒప్పందం జరిగితే ఇరాన్ సంతోషించగలదు.

ఇంతవరకు 'దిగువ ప్రవాహం' తాలూకు ఒప్పందం ఒక్కటే ఒక్కటి జరిగింది. ఇది మద్రాసు తైలశుద్ధి కర్మాగారానికి సంబంధించిన ఒప్పందం. దీనిలో మూడు దేశాలవారు— భారత ప్రభుత్వం, నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ, ఒక అమెరికా సంస్థ—పాల్గొంటున్నాయి. ఎరువుల ప్రాజెక్టులో కూడా పెట్టుబడి పెట్టి మరికొంత ముందుకు సాగిపోవాలని ఇరాన్ మొదట్లో అనుకున్నది. కాని తర్వాత ఇరాన్ తన ఉద్దేశాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. అమెరికా సంస్థ తన మైనారిటీ ఈక్విటీ వాటాలో ఎంత భాగమైనా తీసివేస్తే, ఈ కర్మాగారానికి అమెరికా సహాయ నిధులు లభించవు. కాని మరెన్నో అవకాశాలు వస్తున్నాయి. మరో అమెరికన్ సంస్థ గుజరాత్‌లో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు ఒక పెద్ద భారతీయ సంస్థతో మంతనాలు జరుపుతున్నది. భారత్‌లో పెట్టుబడిపెడితే, బదులుగా ఆ సంస్థ, నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ సమిష్టి యాజమాన్యంలోని ఒక ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే లిక్విడ్ అమ్మోనియాను ఎగుమతిచేయటాలు తప్పకుండా కొనుక్కోవాలి.

ఈ క్షేత్రంలో సహకారాన్ని దాటి ఆలోచిస్తే ఇరాన్‌లో అమ్మోనియా, తదితర పెట్రో కెమికల్ ప్రాజెక్టులలో భారత్ పెట్టుబడి పెట్టాలన్న ఉద్దేశం ఉన్నది. దీనిలో భారత్‌కు వచ్చే లాభాలు దిగుమతుల ఖర్చును తగ్గిస్తాయి. ఎందుకంటే అనేక పెట్రోకెమికల్ వస్తువుల ఉత్పత్తికి మూలవాయువు ఎంతో అవసరమైన ప్రారంభ [illegible] పుష్కలంగా ఉన్నది కాని భారతదేశానికి లేదు.

భారత్‌లో ఉత్పత్తి చేయబడిన యంత్రపరికరాలు, వస్తువులను సమకూర్చి కొన్ని పెట్టుబడులకు సహాయం చేయటం సాధ్యం అవుతుంది. దీని పరిధి ఎంత ఉన్నదో ఇటీవలి సూపార్లో విద్యుత్ (హైడ్రోఎలక్ట్రిక్) పరికరాలు, రైల్వే లోకింగు స్టేషను, ఉక్కుపనియంలో అనేక పట్టిను ఆసియా రాజ్యాలలో కుదురుకున్న వాణిజ్య ఒప్పందాలు సన్నిహితం చేస్తున్నాయి. ప్రయివేటు పెట్టుబడి విషయంలో కూడా ఇదే వైఖరిని అవలంబించవచ్చును. కొన్ని సంస్థలు అటువంటి ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి.

* * *

ఆర్థిక సహకారం వల్ల పరస్పరం లాభం పొందటం అనే దానిని భారత్, ఇరాన్ సంబంధాలు ప్రాతిపదికగా చేసుకుంటే అది విలక్షణ ఉదాహరణగా ఏర్పడగలదు. అనేక ఇతర పొరుగు దేశాలతో సత్సంబంధాలు ఏర్పరచుకోవటానికి భారత్ దీనిని ఇష్టపడి చేయగలదు. ఉదాహరణకు 1965 వ సంవత్సరంలో భద్రతామండలి చర్చలో తుంకు అబ్దుల్ రెహ్మాన్ పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారత్‌కు మద్దతు యిచ్చారు. మలేసియాతో మైత్రికి దీనికన్నా ఎక్కువ శాశ్వతమైన ప్రాతిపదికను కనుగొనటం అత్యంతావశ్యకమై వున్నది.

తుంకు, సింగపూర్‌లో శ్రీ లీక్వాన్ యూ ఇప్పుడు సూయజరు తూర్పున ఉన్న సైన్యాలను ఉపసంహరించటానికి బ్రిటన్ నిర్ణయం తీసుకోవటంలో ఆర్థికంగా ఒక గడ్డు సమస్యను ఎదుర్కొంటున్నారు. నౌకాయానం యొక్క నౌకా నిర్మాణం కేంద్రాలు, తదితర నిర్మాణాలకు వేరే ఉపయోగాలను కనిపెడితే తప్ప వాటిని మూసివేయాల్సి వుంటుంది. భారతదేశానికి సైనిక ప్రయోజనాలలో ఆసక్తి లేక పోవచ్చును. కాని వీటిని శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా మార్చటం సాధ్యమేనా పరిశీలించ దగును.

మిత్ర రాజ్యాలకు యివ్వటానికి భారత దేశం వద్ద డబ్బులేదని వాదిస్తే ఈ సమస్య ఆక్కడితో అంతమై పోయింది. కాని ఆ పని చేసే ముందు టాంజానియా, జాంబియాలకు రైల్వేలకు వీరిదరంగా సహాయం చేస్తున్నారో గమనించాలి. పశ్చిమ జర్మనీ రాజ్యాలవారు, రష్యన్లు, చీనీలేదు పొమ్మన్నప్పుడు వారు ఎంతరేటన్నా సన్నెంచుస్టరర్‌కోట్ల దాంర్కు ఖర్చయ్యే 1060 మైళ్ళ పొడవు రైలు మార్గాన్ని నిర్మించి పెట్టడానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రపంచంలో ఒక స్థానాన్ని సంపాదించుకోవాలంటే కొంత మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వుంటుంది. ఆ విషయాన్ని భారత దేశంలో ఉన్న మనం గుర్తించటం అవసరం.

('స్టేట్స్‌మన్' సౌజన్యంతో)

ఆహారసంస్థచే దాన్యసేకరణ

కోటా పూర్తికానిస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: కరీఫ్‌పంట నుంచి సేకరించదలచిన ఆహారధాన్యాలను భారత ఆహార సంస్థ సేకరించలేకపోయిందని, వాతావరణ పరిస్థితులు, తుఫానులు, ఇతర సరిణామాలు ఇందుకు కారణమని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ కె.టి. చాండీ నేడు ప్రకటించారు.

గత సెప్టెంబరులో నిర్ణయించిన కోటాలు, ప్రకారము 32 లక్షల టన్నుల బియ్యం, 2న్నర లక్షల టన్నుల జొన్నలు, 15 లక్షల టన్నుల ఇతరత్రా రకాల జొన్నలు భారత ఆహారసంస్థ సేకరించవలసి ఉంది. ఇందులో ఏప్రిల్ 16 నాటికి 15 లక్షలు 40 వేల టన్నుల బియ్యం, ఆరులక్షల టన్నుల జొన్నల సేకరించగలిగామని శ్రీ చాండీ చెప్పారు.

శ్రీ దిలీప్ ముఖర్జీ

దేగోయ్ మనిలాలో జరిగిన ఆసియా అభివృద్ధి బ్యాంకు సమావేశంలో పాల్గొని స్వదేశానికి తిరిగివస్తూ తాయ్‌లాండులో దిగారు. పాకిస్తాన్ మిత్రదేశాలు అని భావింపబడుతున్న తమ కాంక్షించటం దీనికి కొంతవరకు కారణం. మరో కారణం సూయజ్ కాల్వ వ్యాపారాన్ని బంద్ చేయటంతో దానివల్ల వచ్చే రాబడి పోయింది. దానిని పాడీఅరేబియా భర్తీ చేసుకోవాల్సి వుంది. ఈ స్థితిలో నాసర్‌కు డబ్బు అవసరం. అరబ్ జాతీయవాదులలోని అతివాదులకు వోటమి లభించటంతో ఇరాన్ చక్రవర్తికి తన రాజ్యంలోనే ఎక్కువ మద్దతుగా ఉన్నట్టు తోస్తున్నది. ఆయన తన భద్రత కోసం పాకిస్తాన్‌తో చెలిమి చేశారు. ఇప్పుడు అటువంటి విధానం యొక్క అవసరం ఆయనకు అంతగా లేదు.

ఇరాన్ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని చేపట్టాలనుకున్నది. ఆ కృషి పూర్తి స్థాయిని అందుకోవటానికి ముందే శ్రీ చాగ్లా అక్కడకు వెళ్లారు. 1967 ఫిబ్రవరిలో ఇరాన్‌కు రష్యాతో పదకొండు కోట్ల డాలర్ల ఖరీదైన ఆయుధ సరఫరా ఒప్పందం జరిగినట్టు ప్రకటింపబడింది. అది ప్రారంభంగా పశ్చిమ ఆసియాలో స్వతంత్ర విధానం కల రాజ్యంగా స్థిరపడటానికి ఇరాన్ కృషి చేస్తున్నది. కూటములు, ఒప్పందాల యొక్క రక్షణ సంబంధించిన ప్రతిపక్షాన్ని మరీమక్కువగా పట్టించుకోవటం సంభవిస్తుంది. ఫలితంగా అవతలివారికి ఎటువంటి దురుద్దేశం లేకపోయినా చప్పున కోపం తెచ్చుకుంటారు.

సరళంగా వ్యవహరించటానికి ఇటువంటి అవరోధాలు ఉన్నప్పటికీ శ్రీమతి గాంధి, ఆమె ప్రభుత్వం కొత్త స్నేహితులను సంపాదించుకోవటానికి చదీచప్పుడు లేకుండా కృషి చేస్తున్నారు. కూటములలో చేరిన రాజ్యాలతో ఎటువంటి సంబంధాలు ఉంచుకోరాదన్న ఆంక్షలు ఇదివరలో ఉండేవి. ఇప్పుడు అవి మాయం అవుతున్నాయి. శ్రీ మొరార్జీ

ఆపాత్రికేయుడు

రచన:

శ్రీ హరీ బిషప్

తుపాకి ధర్మం: 74

గుండెగల దొంగ



కృతగాత్రుడైన మ్యాట్‌డిల్లాన్ ఉన్న బక్‌బోర్డును వెస్‌మార్టిన్ డాడ్జ్‌సిటీకి తోలుకొని వచ్చాడు. బక్‌బోర్డు వీధిలో చప్పుడు చేస్తూ రావడం జనం చూచారు. నమ్మలేకపోయారు.

ఒకరు:— ఏమిటీ వెస్‌మార్టిన్ లాగావుందే!
మరొకరు:—అతడే. నిస్సందేహంగా అతడే!
ఇంకొకరు:—వాడేనా? కాల్చి పారేస్తాను!

బక్‌బోర్డ్ మ్యాట్‌డిల్లాన్ కార్యాలయం మీదుగా వెళ్లింది. చెస్టర్ కూడా

మార్కెట్ ధరలు

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగు డైరెక్టరు నేడు అందించిన 22—4—68 నాడు ఉత్పత్తిదారులు తీసుకొని వచ్చిన వ్రపాయ వంటల లోకు ధరల — క్వింటాలు ధరలు—క్వింటాలుఅనగా 100కిలోగ్రాములు లేదా 220 పౌండ్ల పొనల నుంచి, బరువులు, మన్నులు తీసివేసి. ధరలురూపాయలు, పైసలలో,

ధాన్యం:

నంబరు 1	55—00
జి. ఎ. బి. 24	55—00
యస్. కె. కె.	55—00
కివిడి	55—00
వడ్లు	55—00
మొవ్వవడ్లు	55—00
మొలకొలుకులు	55—00
అక్కుళ్ళు	46—00

బియ్యం:

నంబరు 1	86—42
జి. ఎ. బి. 24	86—42
కివిడి	86—42
యస్. కె. కె.	86—42
నవ్వుకున్న కొలుకులు	86—42
నవ్వులు	86—42
మొవ్వవడ్లు	86—42
మొలకొలుకులు	86—42
అక్కుళ్ళు	72—69

జనపనార:

విజయనగరం 1వ రకం	—
2వ రకం	—
3వ రకం	—
ముదాలవలస 1వ రకం	—
2వ రకం	—
3వ రకం	—
కలకత్తాలో: బస్సాంబాటం	113.87

వేరుశెనగ కాయలు:

విజయవాడ	82—60
రేపల్లె	84—30
విజయనగరం	—
అనంతపురం	—
చిత్తూరు	—
కడప	92—50
ముదాలవలస	—
మచిలీపట్నం	82—60
నంద్యాల	—
ఆదోని	—

వేరుశెనగ పప్పు:

చిత్తూరు	130 00
కడప	—
విజయవాడ	131—25
నంద్యాల	—
విజయనగరం	—
ఆదోని	127—00
ముదాలవలస	—
మచిలీపట్నం	132—50

వేరుశెనగ నూనె:

చిత్తూరు	—
తెనాలి	272—50
అనంతపురం	260—00
విజయనగరం	—
నంద్యాల	—
విజయవాడ	265—00
గుంటూరు	270—00
ఆదోని	250—00
ముదాలవలస	—
మచిలీపట్నం	272—50

అవిశలు: కందులు:

విజయవాడ	112—00
రాజమండ్రి	120—00
విజయనగరం	—
పార్వతీపురం	—
ఒంగోలు	—
గుంటూరు	—

మినుములు:

విజయవాడ	115—00
రాజమండ్రి	115—00
విజయనగరం	—
ముదాలవలస	—
పార్వతీపురం	—
ఒంగోలు	—
గుంటూరు	125—00
పెనుగొండ	118.00

పెసలు:

విజయవాడ	104—00
రాజమండ్రి	110—00
గుంటూరు	114—00
విజయనగరం	—
ముదాలవలస	—
ఒంగోలు	115—00
పార్వతీపురం	—

శనగలు:

విజయవాడ	105—00
గుంటూరు	102—00
విజయనగరం	—

బీడీపప్పు:

నాటుపాలెం అమెరికన్ రకం	972—72
ఇండియన్	872—72
బద్దలు	727—27
ముక్కలు	563—63

మోరి:

అమెరికన్	—
బద్దలు	—
ముక్కలు	—

బెల్లం—1వ రకం

అనకాపల్లి	222 70
హిందూపురం	—
చిత్తూరు	165—00
తాడేపల్లిగూడెం	—
తుని	200.00

2వ రకం:

అనకాపల్లి	190—00
హిందూపురం	—
చిత్తూరు	162—00
తాడేపల్లిగూడెం	—
తుని	180—00

3—వ రకం:

అనకాపల్లి	181—00
హిందూపురం	—
చిత్తూరు	150—00
తాడేపల్లిగూడెం	—
తుని	160—00

పసుపు—కొమ్ములు:

నుగ్గురాలు	—
కడప	210—00

దుంపలు:

నుగ్గురాలు	—
కడప	190—00

పచ్చిమిర్చి—లావురకం:

విజయవాడ	40—00
ఏలూరు	—
రాజమండ్రి	45—00

పచ్చిమిర్చి—సన్నరకం:

విజయవాడ	45—00
ఏలూరు	—

నువ్వులు: ఎర్రవి నల్లవి

తుని	153—33	149—33

చింతపండు:

హిందూపురం: ఒకటవ రకం	—
రెండవ రకం	—
చిత్తూరు	140—00
మదనపల్లి: ఒకటవ రకం	150 00
రెండవ రకం	130 00
పొగాకు ఉత్తరాది విజయవాడ	230 00

నిమ్మకాయలు (1000కి) పెద్దవి:

విజయవాడ	50—00
ఏలూరు	44—00
తెనాలి	40—00
నెల్లూరు	—

నిమ్మకాయలు: చిన్నవి;

విజయవాడ	30—00
తెనాలి	28—00
ఏలూరు	20—00
నెల్లూరు	—

పత్తి:

ఆదోని ముంగారి	—
పారం	124—00
లక్ష్మి	150—00

దూది:

ఆదోని పారం	320—00
లక్ష్మి	315—00
నంద్యాల	—

ఉల్లిపాయలు:

తాడేపల్లిగూడెం బళ్ళారి రకం	22—50
తాడేపల్లిగూడెం గిడుగూర్ రకం	28—00
చిత్తూరు	—
హిందూపురం (బళ్ళారి)	25—00
నాటు	20—00
కడప బళ్ళారిరకం	18 57

బొగ్గులు:

అనంతపురం— తెల్లవి	—
అనంతపురం— పచ్చవి	—

నెయ్యి:

ఒంగోలు	—
గుంటూరు	—

మిర్చి:

గుంటూరు: 1వ రకం	202 00
2వ రకం	180 00
కడప లావురకం	185—00

పచ్చవి: 1వ రకం 2వ రకం

తుని	160 00	130—00

కొబ్బరి కాయలు (1000కి)

విజయవాడ: కొత్తవి	350—00
పాతవి	400—00
రాజమండ్రి: కొత్తవి	370—00
పాతవి	—
పాలకొల్లు: కొత్తవి	330—00
పాతవి	400—00
కొబ్బరినూనె (16 కిలో గ్రా)	

ఆగ్మార్క్ 2 చేయబడిన గ్రేడ్ I

అలంబాజీపేట:	—



శ్రీలంక సమసమాజ సోషలిస్టు పార్టీ 10వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు. (ఎడమనుండి) ఎస్. వెంకటేశ్వరరావు, ప్రసాదరావు, బి. ఆనందరెడ్డి, ఇ. ఎ. ఎస్. రెడ్డి, వ్యాషికేశరావు, వరదరాజు. ఎ. సత్యనారాయణమూర్తి, అబ్దుల్ వహీద్, సుబ్బారావు. (రెండవవరుస) కె. సత్యనారాయణ, పి. ఆర్. కోటేశ్వరరావు, పి. రామారావు, వి. శాయిబాబు, వి. సూర్యనారాయణమూర్తి, మణి గార్గు.

మోటారు బండ్లపై పన్ను విధింపు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై యజమానుల విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 21: రోడ్డు రవాణాపన్నుల దర్యాప్తు సంఘం సిఫార్సు చేసినప్పటికీ పన్నులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వింతమాత్రం తగ్గించకపోవడం విచారకరమని బస్సులు, లారీల అసోసియేషన్లకు సంబంధించిన అఖిలభారత మోటారు యూనియన్ కాంగ్రెస్ నిర్వాహక సంఘం తీర్మానించింది.

ఈ సంఘ సమావేశం నిన్న నేడు ఇక్కడ జరిగింది. ఇటీవల ఆంధ్రలో వాహనాలపై పెంచిన పన్నులు ఉపసంహరించి పన్ను భారం హేతుబద్ధంకాకుండా ఉన్న సర్వీసెస్ అసోసియేషన్లను కాపాడవలసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కోరుతూ యీ సంఘం మరో తీర్మానం చేసింది.

మోటారు శకటాల సవరణ బిల్లును పరిశీలిస్తున్న పార్లమెంటు సంయుక్త పరిశీలక సంఘానికి సమగ్రమైన వివేదికను పంపాలని కూడా తీర్మానించారు.

ఈ సంఘ సమావేశానికి శ్రీ ఎం. వి. సదాశివ అధ్యక్షత వహించారు. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, యు. పి., బొంబాయి, మహారాష్ట్ర, గుజరాత్, మద్రాసు, మైసూర్ పశ్చిమబెంగాల్‌లనుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

చిట్యాలలో కాంగ్రెసు కార్యకర్తల శిబిరం

ప్రదేశ్ కాంగ్రెసుచే ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22 : ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం ఇవ్వాళ ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ ఇలా తెలియజేశారు :

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఆధ్వర్యమున నల్గొండజిల్లా చిట్యాల గ్రామంలో ఈ నెల 24వ తేదీనుంచి 30వ తేదీవరకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరం జరుపబడుతుంది. లోగడ తెలిపిన విధంగా జిల్లాకు అయిదుమంది వంతున అన్ని రంగాలలో అరితేరిన సమర్థతగల కార్యకర్తలను శిక్షణ శిబిరములకు పంపవలెను.

శిబిరాలలో శిక్షణపొందినవారు తిరిగి ఆయా జిల్లాలలోని జిల్లాకుకు కనీసం పందమందికి తక్కువ కాకుండా కార్యకర్తలకు శిక్షణ ఇవ్వవలెను. గాక పెంటనే పక్కంలో చేరునట్లు శిక్షణపొందు కార్యకర్తలను చిట్యాలకు పంపవలెను. హైదరాబాద్ విజయవాడ రోడ్డు నీడ45వమైలులో చిట్యాల ఉంది. చిట్యాల చేరుటకు హైదరాబాద్ నుంచి రావచ్చు. విజయవాడ వైపునుంచి వచ్చువారు నార్కెట్‌పల్లివద్ద దిగిరావచ్చు. (నార్కెట్‌పల్లినుంచి చిట్యాల అయిదు మైళ్ల దూరంలో రోడ్డుమీద ఉంది.)

ప్రభుత్వశాఖలచే మునిసిపల్ నిబంధనలు అతిక్రమణ

హైదరాబాదు కమీషనర్ విమర్శ

హైదరాబాద్, ఏప్రిల్ 21: పురపాలక నిబంధనలను ప్రభుత్వ శాఖలే అతిక్రమిస్తున్నట్లు గమనించిందని హైదరాబాద్ పురపాలక కార్పొరేషన్ కమిషనర్ శ్రీ రామను నేడిక్కడ చెప్పారు.

నేరనిరోధక వారోత్సవం సందర్భంగా ట్రాఫిక్ సమస్యలపై జరిగిన గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా వంటి శాఖలవారు పురపాలక నిబంధనలను అతిక్రమిస్తున్నారని తెలిపారు. రోడ్డును త్రవ్వి తమ పనులు పూర్తిఅయిన తర్వాత కూడా ఆ గోతులను పూడ్చకుండానే వదలి పోతున్నారని చెప్పారు.

రోడ్డు, ఆ విధంగా నున్నప్పుడు ప్రమాదాలు జరగడంలో ఆశ్చర్యం లేదన్నారు.

జైపూర్, ఏప్రిల్ 21: ఏప్రిల్ 5వ తేదీన కోటాలోని ఎరువుల ఫ్యాక్టరీలోని పరంజా కూలి పోవడానికి దారితీసిన కారణాలపై దర్యాప్తు జరుపడానికి రాజస్థాన్ ప్రభు [illegible] అధికారుల కి వచ్చింది.

విదేశాలకు భారత్ ఇవ్వవలసిన బుణాల మొత్తం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 : గత ఫిబ్రవరి నాటికి భారతదేశం విదేశాలకు చెల్లించవలసిన బుణాల మొత్తము రు. 4222.33 కోట్లు. 1968—69 సంవత్సరంలో వడ్డీ క్రింద రు. 119.93 కోట్లు చెల్లించవలసి ఉంది.

మొత్తం 23 బుణాలలో 17 బుణాలను విదేశీద్రవ్యంలో చెల్లించాలి. వీటి మొత్తం రు. 3,438.24 కోట్లు. అమెరికాకు చెల్లించవలసిన రు. 1399.52 కోట్ల మొత్తం అన్ని బుణాలలోనూ పెద్దది. అంతర్జాతీయ బ్యాంకునకు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు రు. 850 కోట్లకు పైగా చెల్లించాలి. బ్రిటన్‌కు రు. 457.22కోట్లు, పశ్చిమజర్మనీకి రు. 387.77 కోట్లు, జపాన్‌కు రు. 193.66 కోట్లు చెల్లించవలసిఉంది.

సోవియెట్ యూనియన్, చెకోస్లావాకియా, యుగోస్లావియా, పోలండ్ దేశాలకు రు. 469.72 కోట్ల మేరకు చెల్లించవలసి ఉన్న సాలగు బుణాలను సరుకులు ఎగుమతి చేసి తీర్చుకోవలసి ఉంది.

రు. 314.37 కోట్లు మేరకుగల రెండు బుణాలను రూపాయలలో తీర్చుకోవాలి. ఇందులో అమెరికాకు చెల్లించవలసిన మొత్తము రు.313.4 కోట్లు. పి.ఎల్. 480 బుణాలు ఈ లెక్కలో చేరలేదు.

1947 మార్చి 31వ తేదీకి పూర్వం భారతప్రభుత్వం చెల్లించవలసి ఉన్న బుణాల మొత్తం రు. 55.48 కోట్లు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చెల్లించవలసి ఉన్న మొత్తం రు. 45.47 కోట్లు. ఈ మొత్తాలు బ్రిటన్‌లో తీసుకున్న స్టెర్లింగ్ బుణాలను సూచిస్తున్నాయి.

(యు.ఎన్.ఐ.)

ఆగస్టులో ఎస్.జి.పి.లచే పెద్ద ఎత్తున ఆందోళన

రాష్ట్రసంఘంఅధ్యక్షుడుశ్రీరామములు ప్రకటన

(స్వకీయ విలేఖరి) నెల్లూరు ఏప్రిల్ 22 :

1968 ఆగస్టులో పెద్ద పోరాటం సాగనున్నదనీ, త్యాగాలు చేయడానికి అందరూ సిద్ధంగా వుండాలనీ, పగతీర్చుకునే చర్యలు జరగగలవనీ, వాటి కెవరూ భయపడరాదనీ ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. పి.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నిన్న నెల్లూరుజిల్లా ఎస్. జి. పి.ల వార్షిక మహాసభ సందర్భంగా జరిగిన బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

అందరూ సమైక్యంగావుండి రాష్ట్ర సంఘం పిలుపుకోసం వేచివుండాలని ఆయన చెప్పారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజా ఎత్తుగడలను ఆయన వివరించారు. శ్రీ శ్రీరాములు నాయకత్వాన ఉన్న బృందానికి, కొత్త కెప్టెన్ శ్రీ ఎం. టి. రాజా నాయకత్వంవుండే బృందానికి మధ్య పెద్ద క్రికెట్‌పోటీ జరగనున్నదనీ, మన ముఖ్యమంత్రి అంపైర్‌గా వ్యవహరించకపోతే ఆయన ఎవరిపక్షాన చేరుతారో చూడాలనీ, ఆ తర్వాత ఆయన గెలుపొందినవారి తరుపున చేరవచ్చునని శ్రీ శ్రీరాములు అన్నారు.

రాజస్థాన్, కేరళవంటి రాష్ట్రాలు కేంద్ర డి. ఏ. సు పూర్తిగా అమలుపరచగా, ఆంధ్ర ఎందుకు మొండికాడుతున్నదో తెలియడం లేదని ఆయన చెప్పారు. క్రిందటిదఫా కేంద్రప్రభుత్వం పైనా కమీషన్‌ను నియమించినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానిద్వారా పొందవలసిన సహాయాన్ని పొందలేకపోయింది. కాని పొరుగునవున్న మద్రాసు రాష్ట్రం తెలివిగా కేంద్రకరవుభత్యం రేట్లను అమలుపరచి అందుకు కాగల ఖర్చును పైనాన్స్ కమీషన్ ప్రతిపాదనలద్వారా కొంతవరకైనా రాబట్టుకోగలిగింది అని శ్రీ శ్రీరాములు చెప్పారు. కనీసం యిప్పుడు నియమిస్తున్న పైనాన్స్ కమీషన్‌ద్వారానైనా యిందుకు సంబంధించిన సహాయాన్ని పొందడానికి ఆంధ్రప్రభుత్వం ప్రయత్నించడం శ్రేయస్కరం కాగలదని చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో రిటైరుంది అయిన ప్రభుత్వ ఉద్యోగులు కొత్తపార్టీగా రూపొంది, పురపాలక ఎన్నికలలో పోటీచేసి ఆ సంఘాలను తమ స్వాధీనం చేసుకొనున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే వారు తాననధను పోటీచేసి గెలవ [illegible], ప్రభుత్వాన్ని కూడా వారు స్వాధీనపరుచుకోగలరని ఆయన చెప్పారు. అందువల్ల ఉద్యోగులనుంచి తొలగించబడతామని మన ఎస్. జి. పీలు భయపడనక్కర్లేదన్నారు. అప్పుడే మన ఎస్. జి. పీలం అవకాశాలు మెరుగవుతగల వన్నారు.

శ్రీ కృష్ణారావు వేతనసంఘం వివేదిక చెడ్డదిగనుక దానిని వెంటనే ప్రచురించడం జరిగిందని శ్రీ శ్రీరాములు అన్నారు. చాలా కాలం క్రిందటనే సమర్పించబడిన రెండవ వేతనసంఘం వివేదికను ప్రభుత్వం యింత వరకు ప్రచురించలేదని, దానివిబట్టి అందులో అలవెన్సులు మొదలైనవాటికి సంబంధించి కొన్ని మంచి సిఫార్సులు వుండివుంటాయని మనం అనుకోవలసి వస్తుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం అధికారాన్ని ప్రదర్శించే మన సుతో విధ్వంసం, చట్టవిరుద్ధం వంటి అధికార దర్పపు మాటలు ఉపయోగిస్తుందని, నిగుంటుపు ప్రకారం విధ్వంసం అంటే ప్రభుత్వాన్ని కూలదోయడం అని అర్థమనీ ఆయన అన్నారు. బేతాన్ని పుచ్చుకుంటూ, నిరసన లేఖలు యిస్తున్నప్పుడు అది విధ్వంసక్రియ ఎలాగవుతుందనీ, అలాగే పనివాలయంముందు ధరణ జరిగినప్పుడు అది చట్టవిరుద్ధమన్నారని శ్రీ శ్రీరాములు అభిక్షేపించారు. ధరణ అంటే భగవంతుని పాదాలముందు ప్రార్థన అని అర్థమనీ, అలాగే ఈ ధారణకు ప్రభుత్వ పాదాల ముందు ప్రార్థన అన్న అర్థమనీ ఆయన వివరించారు. ప్రజాస్వామికవ్యవస్థలో అధికారుల మనస్సులు మారాలని ఆయన కోరారు.

"68 ఒలింపిక్ క్రీడలనుంచి దక్షిణాఫ్రికా బహిష్కారం"

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం

తుంగ, ఏప్రిల్ 21

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తన కార్యవర్గం సభ్యులకు ఒక తంతి సందేశంపంపుతూ ఈఏడాది దక్షిణాఫ్రికా ఒలింపిక్ క్రీడలలో పాల్గొనడం అంత సమంజసంకాదని భావిస్తున్నామని సభ్యులు తమ అభిప్రాయాలు తెలపాలని కోరింది.

తపాలాపోటీల పద్ధతిని అనుసరించుతున్న యీ నిర్ణయం పంపిన తంతిలోని విషయం యిది: "మొత్తం అంతర్జాతీయ వాతావరణాన్ని పరిశీలించిన తర్వాత యీ కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా దక్షిణాఫ్రికా యీ క్రీడలలో పాల్గొనరాదనే నిర్ణయం చేసింది. యీ దేశానికి ఆహ్వానాలు పంపకుండా వుండాలన్న నిర్ణయాన్ని మీ రంతా ఆమోదించాలని దీని వెంటనే కేబుల్‌ద్వారానే జవాబు యివ్వవలసి కోరుతున్నాం."

ఈ విధంగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ప్రవంతిభిప్రాయానికి తలఒగ్గింది.

మొత్తం 71 మంది సభ్యులుగల ఐ. ఒ. సి. సిఫార్సును, వీరిలో 36 మంది కాదన్నా కూడా దక్షిణాఫ్రికాను ఆహ్వానం పంపవలసి వుంటుందని అధిక సంఖ్యాకులు దీనిని ఆమోదించాలని యీ కమిటీ అధ్యక్షులు శ్రీ అవేరీ బ్రుండేజ్ పేర్కొన్నారు.

9 మందిగల యీ కార్యవర్గం అత్యవసర సమావేశంలో దక్షిణాఫ్రికాను యించుమించు బహిష్కరించాలనే నిర్ణయమే తీసుకున్నారు. ఆదేశానికి ఆహ్వానం పంపరాదని వారు నిర్ణయించారు.

ఈ కార్యవర్గం ప్రసంగంలో గత 60 రోజులుగా జరిగిన అనేక పర్యవేక్షణ దురంతాల దృష్ట్యా యీ నిర్ణయం తీసుకున్నదని అధ్యక్షులు ప్రకటించారు.

అయితే రష్యనుసహా 40 దేశాలు దక్షిణాఫ్రికాపై తాము ఒలింపిక్ క్రీడలనే బహిష్కరిస్తామని చేసిన హెచ్చరింపుల దృష్ట్యా ఐ. ఒ. సి. యీ నిర్ణయం తీసుకున్నది.

భారత్ హర్షం

భారత్ ఒలింపిక్ సంఘం అధ్యక్షులు రాజాభలీంద్రసింగ్, ఒలింపిక్‌కమిటీ కార్యవర్గం నిర్ణయాన్ని హర్షించారు. 1968లో మెక్సికోలో జరిగే ఒలింపిక్స్‌లో పాల్గొనాలని దక్షిణాఫ్రికాపెట్టుకున్న అర్థీతిరస్కరించిన నిర్ణయాన్ని భారత్‌బలపర్చుతుందని ఆయన అన్నారు.

అయితే జోహాన్స్‌బర్గ్‌లో యీ నిర్ణయం పట్ల వ్యయాన్ని దిగ్భ్రాంతికరంగా విచ్ఛిన్నం చేయడమేనని దక్షిణాఫ్రికా ఒలింపిక్‌కమిటీ అధ్యక్షుడు ప్రకటించారు అన్నారు.

సహకార కేంద్ర బ్యాంకు లసమస్యలు

చర్చలకు హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ రి ఆధ్వర్యాన ఇక్కడి త్రూప్‌బజారులోని బ్యాంకు భవనంలో ఈ నెల 23, 24 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని సహకార కేంద్ర బ్యాంకులప్రతినిధుల సమావేశం జరుగుతుంది.

స్వల్పకాలిక ఋణ సహాయానికి సంబంధించిన వివిధ సమస్యలను ప్రత్యేకించి కేంద్ర సహకార బ్యాంకులకు సంబంధించిన సమస్యలను సమావేశంలో చర్చిస్తారు.

ఈ నెల 23వ తేదీ ఉదయం 9.30 గంటలకు సహకారశాఖామంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రారంభోత్సవానికి పంచాయతీరాజ్యమంత్రి శ్రీ తోట రామస్వామి అధ్యక్షతవహిస్తారు. దేవాదాయ ధర్మాదాయ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు, రిజర్వు బ్యాంకువారి వ్యవసాయ పరపతిశాఖ ప్రధాన అధికారి డాక్టర్ సి.డి. దేశ్‌ముఖ్ తదితర ప్రముఖులు ప్రసంగిస్తారు

మోంఘిర్, ఏప్రిల్ 21 : బీహార్ బంద్ సంఘటన మంత్రివర్గాన్ని ఏప్రిల్ 23వ తేదీన గాని, ఈ నెలాఖరులోగాని విస్తరించడం జరుగుతుందని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ భోలా పాస్వాన్ స్రీ నేడు ఇక్కడ చెప్పారు.

భారత-పాక్ సంబంధాలు

కోసిగిన్ ప్రకటనపై ఢిల్లీలో హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : భారత—సోవియెట్ మైత్రికి అంతరాయం రానిచో పనులేవి సోవియెట్ యూనియన్ చేయదని ఇక్కడ అధికారవర్గాలవారికిల విశ్వాసం, సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్, పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ భారత—పాకిస్థాన్ సంబంధాలపై చేసిన సమిష్టి ప్రకటన వల్ల బలపడింది.

భారత—పాకిస్థాన్ సంబంధాలు మామూలు స్థాయికి వచ్చేందుకు కాశ్మీర్ సమస్య అంతరాయంగా ఉన్నదని అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ ప్రస్తావించి ఉండటం తద్వారా పాకిస్థాన్, సమిష్టి ప్రకటనలో కాశ్మీర్ ప్రస్తావన లేకపోవడం పరిశీలకులు గమనించారు.

భారత—పాకిస్థాన్‌దేశాలు తమ మధ్య ఎదురైన ప్రత్యేకంగా ఉన్న వివాదాలను తాష్కెంట్ డోరణిలో పరిష్కరించుకో లని శ్రీ కోసిగిన్ చేసిన ప్రకటనను అధికారవర్గాలవారు హర్షం వెల్లడించారు.

—:o:—

మాస్కోకు కోసిగిన్ ఆగమనం

మాస్కో, ఏప్రిల్ 21 : ప్రధానమంత్రి శ్రీ ఎలెక్సీ కోసిగిన్ అధికార హోదాలో పాకిస్థాన్‌లో పర్యటించి నేడు ఇక్కడకు తిరిగి వచ్చారు.

శ్రీ కోసిగిన్ స్వదేశానికి తిరిగి వెడుతూ ఢిల్లీలో కొద్ది సేపు ఆగారు.

—:o:—

అయూబ్‌కు పూర్తి స్వాస్థ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ పూర్తిగా స్వాస్థ్యం పొందారు. ఆయన ఇప్పుడు సంపూర్ణాధికారాలు చెలాయిస్తున్నారు.

పాకిస్థాని అధ్యక్షునితో ఇటీవల చర్చలు జరిపినప్పుడు తమకు కలిగిన ఈ అభిప్రాయాన్ని సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి నేడు తెలియజేశారట.

—:o:—

మేయాన్ అగ్ని పర్వతంలో సంటలు

మనిలా, ఏప్రిల్ 21 : 8000 అడుగుల ఎత్తైన మేయాన్ అగ్నిపర్వతం ఏ క్షణంలోనైనా పగిలిపోయే విధంగా, భుగభుగ మండిపోతున్నది. వేరాది ప్రజల తీవ్రహెచ్చరికారు. సుమారు 75 వేలమంది ఈ అగ్నిపర్వత ప్రాంతాలనుంచి ఖాళీ చేయవలసి ఉంటుంది.

ఇప్పుడు ఎర్రగా నాలికలు చాచి బుసలు కొడుతున్నట్లు ఉన్న ఈ అగ్నిపర్వత శిఖరం, పగిలి లావా క్రక్కడం ప్రారంభించటం అనేది రోజుల్లో, జరుగవచ్చును, నెలల్లో జరుగవచ్చును.

ఈ మేయాన్ పర్వతం పోయినసారి పగిలినప్పుడు 1947లో కష్టం తక్కువేగాని ఇదే పర్వతం 1814లో పగిలి లావా ప్రవహించి సజీవంగా 1200 మంది భూస్థాపితమైపోయారు. మూడు పట్నాలు నాశనమైనాయి.

దక్షిణ మధ్య రైల్వే

కొండరు నోటీసు

కమర్షియల్ లాభాలు 1—5—68 నుంచి 31—5—1969 వరకు 12 నెలల కాలము "అన్ లాండింగ్, సీండర్ పికింగ్" కాంట్రాక్టు పనికై నిలువచేయ కొండర్లు కోరబడుతున్నవి.

2. కొండర్లు నిర్ణీత ఫారములలో సీలు చేసిన కవర్లలో దాఖలు చేయవలెను. ఈ ఫారముల ఖరీదు రు. 5 (అయిదు రూపాయలు మాత్రము) డివిజనల్ సేఫ్టీ మాస్టర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడవారికి చెల్లించి (ఎస్సీ, ఎస్టీలలోనూ రిజర్వు ఖాళీలు) సీనియర్ డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్) విజయవాడవారి దగ్గరనుండి కొండరు ఫారములు తీసుకోవలెను. కొండరు ఫారములు 22.4.1968 నుంచి అన్ని పనిరోజులలోనూ ఫీసు చేరలతో పరిరు కార్యాలయములో లభించును.

పై కాంట్రాక్టులు కావలసిన ధరావతు రు. 325/— ఈ డబ్బును 10—5—68 మ. 3 గంటలలోగా డివిజనల్ సేఫ్టీ మాస్టర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడవారికి చెల్లించవలెను.

4. కొండర్లు డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్) విజయవాడవారికి 11—5—68 తే. మ. 3.00గంటలలోగా దాఖలు చేయవలెను.

5. కొండరు ఫారములు పోస్టు ద్వారా కోరుతూ వంపునటువంటి సమియార్డర్లు డివిజనల్ సేఫ్టీ మాస్టర్‌వారు 4—5—68 మ. 12.00 గంటల తర్వాత అంగీకరించరు. కాని కొండరు ఫారములు స్వయంగా తీసుకొనదలచినవారు ఖరీదును డివిజనల్ సేఫ్టీ మాస్టరు 10—5—1968 మ. 12 గంటల వరకు చెల్లించవచ్చును.

6. కొండర్లతోపాటు ఇటీవలిఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు, పాన్సీ సర్టిఫికేట్ జతపరిచవలెను. ఆ విధంగావచ్చని కొండర్లు పరిగణింపబడవు.

7. కొండర్లను 11—5—1968 తేదిన సా. 4.00 గంటలకు హాజరైన కొండర్లు లేక వారి అధికారము పొందిన ప్రతినిధుల సమక్షమున డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్) ఆఫీస్ విజయవాడవద్ద తెరువబడును.

8. ఏ కారణములు తెలుపకయే ఏ కొండరునూ లేక అన్నింటిని నిరాకరించు హక్కు డివిజనల్ సూపరింటెండెంట్, విజయవాడవారివే రిజర్వు చేసుకొనబడినది.

డివిజనల్ సూపరింటెండెంట్,
మెకానికల్ బ్రాంచి, దక్షిణ మధ్య రైల్వే
విజయవాడ, 20.4.68

ఎంతో సౌఖ్యముగా గడ్డము చేసుకోండి

పామోలివ్ షేవింగ్ బ్రష్షును ప్రత్యేకముగా తయారుచేయబడిన నైలాన్ కుచ్చులు ఉండుటవలన బ్రష్షు మెత్తగా, సౌఖ్యముగా ఉండుంది. గడ్డమునకు పట్టు నుదగునలగునా అంటు కొనేలా యీబ్రష్షు పరిపక్వమైన ఆకారములో తయారుచేయబడినది. కేవలం సాగదైన ప్లాస్టిక్ పిడిని కూడ మీరు పెట్టుకొంటారు—దీనివలి పట్టుకొనుటకు సులభము. శుభ్రపరచుట తేలిక!

పట్టు నుదగును ఎక్కువగా, ఏకరీతిగా పట్టంచే బ్రష్—చాలా కాలము నిల్వుతుంది కూడ!

ఎల్లప్పుడూ సౌఖ్యముగా గడ్డము చేసుకొనుటకు ఒక పామోలివ్ షేవింగ్ బ్రష్షును కొనండి

జాతీయ నేరనిరోధక వారము సందర్భముగా నిర్వహించిన వ్యాస రచన పోటీ ఫలితములు

పోలీసు అధికారులు

1. శ్రీ పి. ఎల్. పాటిల్, సబ్‌ఇన్‌స్పెక్టర్, బ

త్రిభాషాసూత్రం ఒక్కటే శరణ్యం

భాషాసమస్యపై మొరార్జీ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 :

భాషాసమస్యకు త్రిభాషాసూత్రం ఒక్కటే పరిష్కార మార్గమని ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ఉద్ఘాటించారు.

ఢిల్లీలోని తమిళ సాంస్కృతిక కన్వెన్షన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, చాలా హామీలు స్థాయికి వెళ్లిన ప్రజల ఆవేశాలు తగ్గుముఖం పట్టినవని ఆయన పేర్కొన్నారు.

పది సంవత్సరాల కాలంలో ఒక పరిష్కారం తప్పక సాధ్యపడుతుందని తమ విశ్వాసమని, పిట్టి పట్టింపులు లేకుండా అన్ని రాష్ట్రాలు త్రిభాషా సూత్రాన్ని అమలుపరచవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

భాషా సమస్యపై తీవ్రవాద అభిప్రాయాలు ప్రచారంచేసే దోరణికి నిరసిస్తూ, కొందరు కాంగ్రెసు నాయకులుకూడా ఈ పని చేస్తున్నారని ఆయన విమర్శించారు.

మద్రాసులో తాము చాలామందిని కలుసుకొన్నామనీ, కేంద్ర భాషా విధానంపట్ల వారిలో వ్యతిరేకాభిప్రాయం లేదనీ శ్రీ మొరార్జీ చెప్పారు. భాషా విధానం తమకు వ్యతిరేకంకాదని వారికి తెలుపుచున్నారు.

జాతీయ లంచిత్‌సేనవంటివాటి ఆవిర్భావంపై తమ అభిప్రాయాలు తెలుపుతూ, 'స్థానిక చిలకుల అసమర్థత వాటి పెరుగుదలకు ప్రధాన కారణమని' ఆయన చెప్పారు. విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా ప్రభుత్వం పోరాటం సాగిస్తున్నదనీ తుది విజయం లభించగలదన్న నమ్మకం తమకున్నదనీ ఆయన ఉద్ఘాటించారు.

బడ్జెట్‌పై ప్రజలకు సమాధానమిస్తూ, వార్షికాదాయం 7500 రూపాయలకుమించని వారిపై ఆదాయపుపన్ను ఉండరాదని శ్రీ భూతలింగం చేసిన సిఫార్సును తాము అమలు జరపలేకపోయామని ఆయన చెప్పారు. దేశంలో 25 లక్షలమంది ప్రజలు ఇప్పుడు పన్ను చెల్లిస్తున్నారనీ, అంటే మొత్తము జనాభాలో వారు అర్ధ శాతం ఉంటారనీ చెబుతూ, ఇంతకంటేమరిదీకి మినహాయింపు ఇస్తే ఈ పథకానికి తగ్గిపోతుందని ఆయన వివరించారు.

కేంద్రంలో పార్టీ ఫిరాయింపులకు అవకాశం లేదని, ఆయన అన్నారు. ముప్పయిమంది కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్షంలో చేరతారని కొంతకాలం ఒక బెదరింపు వచ్చిందనీ, అదే జరిగితే 60 మంది ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసులో చేరతారని తాము చెప్పామనీ,అప్పటి నుంచీఫిరాయింపులు ఆగినట్లు రాలేదనీఆయనచెప్పారు.

కేంద్రం రాష్ట్రాల సంబంధాలు, ముఖ్యంగా మద్రాసుతో కేంద్రం సంబంధాలపై ప్రభుత్వం అవాబిస్తూ, నిధుల నివ్వడంలో తాము పక్షపాతం చూపుతున్నట్లు వివక్ష చూపలేదని ఆయన అన్నారు. ఎంతెంత డబ్బు కావాలని మద్రాసు కోరుతుందనీ, అది తమ వద్ద లేదనీ ఆయన పేర్కొన్నారు.

ఇటీవల ఆయన తమ మద్రాసు యాత్రకు రద్దు పర్చుకున్నారని అడగ్గా, తాను రద్దు చేసుకోలేదనీ శ్రీ అన్నాదురై తమ రాకకు వ్యతిరేకులని తమతో చెప్పారనీ శ్రీ దేశాయ్ అన్నారు. మద్రాసులో ఏర్పాటు చేసిన సభ రద్దు అయినట్లు శ్రీ అన్నాదురై తమకు పోనులో చెప్పారనీ, ఆ తర్వాత తాము ఆ సభ ఏర్పాటుచేసినవారికి పోను చేయగా సభ రద్దు చేసుకోలేదని వారు చెప్పారనీ శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

శ్రీనిడుముక్కల సుబ్బారావు శాలధర్మం

ఏలూరు, ఏప్రిల్ 21 : సుప్రసిద్ధ రంగస్థలనటులు శ్రీ నిడుముక్కల సుబ్బారావు గత బుధవారంనాడు, తమ 72 వ ఏట లోకపోకలు చాలించారు. శ్రీ సుబ్బారావుగారు చాలా కాలముగా ఆంధ్ర రంగస్థలంలో ప్రసిద్ధ నటులుగనుటయేగాక, తరువాత సినిమాలోకూడా నటించారు. వారికొక కుమార్తె, ఇద్దరు మనుమలు, ఇద్దరు మనుమరాండ్రు గలరు. (స్వ.వి)

(3 వ కాలం తరువాయి)

ర్థులతో కలసి రోటరీక్లబ్ ఏర్పాటుచేయడం గూర్చి మాట్లాడారు. రోటరీ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ రామారావ్ క్లబ్బుకు అభినందనలు తెల్పారు. వరోక మాజీ గవర్నర్ శ్రీ కె. ఎస్. దత్తు ముఖ్య అతిథిని సభికులకు పరిచయం చేశారు.

శ్రీ బ్రహ్మయ్య లయ ప్రసంగం కొనసాగిస్తూ రోటరీ ఆదర్శాలు, మన జీవనవిధానానికి ఆదర్శాలకు అనుగుణమైనవనీ సర్వజనులు సుఖంగా ఉండాలన్న మన ప్రాచీన ఆదర్శమే రోటరీ క్లబ్బు ఆదర్శమనీ చెప్పారు. రోటరీ క్లబ్బు సభ్యులు స్వార్థరాహిత్యం, సేవా తత్పరత అలవరచుకోవాలన్నారు.

కాకినాడ, అనకాపల్లి, పోడవరం, విజయనగరం, క్లబ్బులు అభినందనలు తెలిపాయి.

శ్రీ ఎస్. సోమయాజులు వందన సమర్పణం చేస్తూ, అభివృద్ధి చెందుతున్న విశాఖపట్టణం విషయంలో శ్రీ బ్రహ్మయ్య వెలిబుచ్చిన భావాలను ప్రస్తావించి, వాటి అమలుకై తమకుగల రాజకీయ సలుకుబడిని వినియోగించవలసిందని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎస్. ఎం. వెంకటరమణను క్లబ్ సభ్యుడుగా చేర్చుకున్నారు. శ్రీ వి. వాసుదేవన్‌కు తిరిగి సభ్యత్వం ఇచ్చారు. (స్వ.వి)

Printed and Published for Nagaswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambha Prasad. Phone : Vijayawada 5667 & 826.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ నెల 18 న జేడీకి న్యూఢిల్లీలో సైన్యాధిపతుల సమావేశంలో ప్రసంగించారు. ప్రధాని కుడివైపున రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, ఎడమవైపున వర్యసైన్యాధ్యక్షుడు జనరల్ కుమారమంగళం వున్నారు.

పస్యరక్షణ పనిముట్లు

కొనుగోలుకు పంచాయతీ సమితులకు ఆదేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 22 : ఆయా ప్రాంతాల అవసరాలనుబట్టి ప్రదర్శనావసరాలకు స్ప్రేయర్లు, డస్టర్లుసహా మేలురకం వ్యవసాయ పనిముట్లు, కొనుగోలు చేయవలసిందని సమాజాభివృద్ధి కార్యక్రమంక్రింద పంచాయతీ సమితులను ఆదేశించడం జరిగింది.

పస్యరక్షణ సమితుల్లో కొనుగోలుచేసి, రైతులకు పంపిణీ చేసేందుకై వ్యవసాయశాఖ ఒక పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం క్రింద రైతులకు చేతితో పని జరుపుకోడానికి వీలైన స్ప్రేయర్ల కొనుగోలుకు రు. 150 కు మించకుండాను, విద్యుచ్ఛక్తితో పనిచేసే స్ప్రేయర్ల కొనుగోలుకు రు. 1000 లకు మించకుండాను, ఖరీదులో 50 శాతంమేరకు సబ్సిడీ మంజూరు చేసేందుకు వివిధ జిల్లా వ్యవసాయశాఖాధికారులకు ధనం కేటాయించారు.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో జిల్లావ్యవసాయశాఖాధికారులకు సుమారు రు. 11 లక్షలు విడుదల చేయడం జరిగిందని వ్యవసాయశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. 1966—67లో ఇందుకుగాను రు. 2.75 లక్షలు విడుదల చేయగా, 1967—68 లో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నందువల్ల డబ్బు సమకూర్చలేక లేకపోయిందని ఆయన వివరించారు.

సరఫరాచేయబడిన పస్యరక్షణ పనిముట్ల పథకంక్రింద, పంచాయతీ సమితులు ప్రభుత్వం విడుదల చేసిన ధనంతో స్ప్రేయర్లు, డస్టర్లు, కొనుగోలుచేసి, గ్రామపంచాయతీలకు లభింపజేస్తాయి. అంతేకాక విత్తనాల గిడ్డంగులలోనూ, పంచాయితీ కార్యాలయాలలోనూ క్రిమినాశక మందులు, తెగుళ్ల నివారణ మందులు కూడా నిల్వచేస్తారు.

పంటలకు క్రిములు, తెగుళ్లు పట్టినప్పుడు స్ప్రేయింగ్, డస్టింగ్ పనులలో గ్రామసేవకులు, నిస్తరణాధికారులు రైతులకు తోడ్పడుతారు.

శాంతిచర్చలకు వార్సా తగినస్థలం

భారత, సోవియెట్ ప్రధానుల ఏకీభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : అమెరికా, ఉత్తర వియత్నాంలమధ్య ప్రాథమిక శాంతిచర్చలకు వార్సా తగినస్థలమని సోవియెట్ ప్రధాని శ్రీ కొసిగిన్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలియవచ్చింది.

తుదకు వార్సాలోనే శాంతిచర్చలు జరపడానికిగల అవకాశాలనుగూర్చి ఇంకా పరిశీలన జరుగుతున్నట్లు అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

వార్సా అనేకవిధాల యోగ్యమైనదికాబట్టి, అక్కడ చర్చలజరపడానికి అమెరికా అంగీకరిస్తే సోవియెట్‌యూనియన్ అనందించగలదని శ్రీ కొసిగిన్ శ్రీమతి ఇందిరాగాంధికి చెప్పినట్లు తెలిసింది.

సైగాన్‌లో ప్రదర్శనలు రద్దు

సైగాన్, ఏప్రిల్ 21 : అమెరికాతోజరిపే చర్చలలో హనోయ్‌తో ఎలాంటి రాజీకి అంగీకరించరాదన్న దక్షిణ వియత్నాం విదార్థులకు మద్దతుగా తలపెట్టిన పాదయాత్ర ప్రదర్శనలు నేడు రద్దు అయ్యాయి.

ఈ విషయంలో ప్రజలు పూర్తిగా నిర్లిప్తతంగా ఉండటంవల్ల ఈ నిర్ణయానికి రావలసివచ్చింది.

అధ్యక్షుడు ఎన్‌గుయెన్ వాథియూ భవనం సమీపంలోని స్టేడియంలో ప్రభుత్వ విధానాన్ని బలపరచేందుకు శనివారంనాడు ఏర్పాటు అయిన సభకు జనం అట్టేమంది రాలేదు.

'సెంటో' కూటమి రాజ్యాల సమావేశం

లండన్‌లో 23 న ప్రారంభం

లండన్, ఏప్రిల్ 21: మధ్యప్రాచ్యరక్షణ కూటమి (సెంటో) సభ్య దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం వచ్చే మంగళవారం ఇక్కడ ప్రారంభమవుతుంది. ఇది ఇంతకు పూర్వం రెండు సార్లు వాయిదా పడింది.

మధ్యధరా సముద్రంలో రష్యానౌకాబల కేంద్రీకరణ సమస్య ఈ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం కాగలదని భావిస్తున్నారు.

ఈ కూటమిలో అయిదు సభ్యదేశాలు వున్నాయి. సర్వికాసియా సమస్య, సూయజుకు తూర్పున, వర్తియన్ సింధూశాఖనుంచి బ్రిటన్ తన సేనలను ఉపసంహరించుకునే సమస్య గురించి కూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

అమెరికా తరపున విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ హాజరు కావలసి వున్నదికాని వియత్నాం సమస్యవల్ల ఆయన వాషింగ్టన్ నుంచి కదలజాలరేదు.

సభ్యప్రాచ్యంలో సోవియట్ విస్తరణ ప్రమాదం నుంచి రక్షణకు 1955లో "బాగ్దాద్‌సంధి"అనే పేరుతో మొదటగా దీన్ని ఏర్పాటు చేశారు. కాని కాలక్రమంలో ఈ కూటమిలోని మూడు సభ్యదేశాలు రష్యాతో సంబంధాలు నెలకొల్పుకుని వృద్ధి చేసుకుంటున్నాయి. ఈ సభ్యదేశాలైన టర్కీ, ఇరాన్, పాకిస్తాన్‌లలో సోవియట్ ప్రధాని కొసిగిన్ ఇటీవలే పర్యటించారు.

గత ఏడాదిజూన్‌లో అరబ్—ఇజ్రేల్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకుని సోవియట్ రష్యా మధ్యధరా సముద్రంలో దాదాపు 50 యుద్ధనౌకలను వుంచింది.

ఈ కూటమిలో పాకిస్తాన్, టర్కీ, ఇరాన్‌లుగాక అమెరికా, బ్రిటన్‌లు కూడా సభ్యురాండ్రుగా వున్నవి. మధ్యప్రాచ్య సభ్య దేశాలు పై రెండు దేశాలపట్ల స్వీయ కారణాలవల్ల అసంతృప్తితోవున్నవి.

గుంటూరులో వార్డుల పునర్విభజన

ముఖ్యమంత్రికి జనసంఘం విజ్ఞాపన

గుంటూరు, ఏప్రిల్ 21: గుంటూరు పురపాలక సంఘంలోని వార్డులను పునర్విభజిస్తూ కార్యదర్శిచేసిన ప్రతిపాదనలు అధికారవర్గానికిఅనుకూలం రాజకీయ దృష్టితో చేయబడినవని న్యాయమైన పద్ధతిలో జరుగలేదని పట్టణ జాతీయ జన సంఘం ప్రతినిధివర్గం నిన్న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో తెలియ జేశారు.

పట్టణంలో వార్డుల విభజనలో జరుగుతున్న అవకతవకలు, మంచినీటి ఎద్దడి గురించి ఈ ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రికి విడివిడిగా రెండు విజ్ఞాపన పత్రములు సమర్పించింది.

అనేక ఉదాహరణలతో ఈ ప్రతినిధి వర్గం వారు ముఖ్యమంత్రికి కూలంకషంగా పరిస్థితిని వివరించారు. ముఖ్యమంత్రి సావధానంగా విని సానుభూతితో విషయాలు పరిశీలిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ ప్రతినిధివర్గంలో సర్వశ్రీ జి.వి.ఎల్. నరసింహారావు, కర్లపూడి రాఘవరావు వనమా పూర్ణచంద్రరావు, బి. ఎస్. సింగ్ శ్రీ వై. సి. రంగారెడ్డి (ఎం. ఎల్. ఎ.)గారలు వున్నారు. వీరు అసంతృప్తం మునిసిపల్ పరిపాలనాశాఖ డైరెక్టర్‌ను కూడా కలుసుకుని విజ్ఞాపన పత్రములు సమర్పించి పరిస్థితులను నివేదించారు.

మంచినీటి ఎద్దడి గురించి యిచ్చిన విజ్ఞాపన పత్రంలో జన సంఘం ప్రారంభించిన ఆందోళన, కార్యకర్తలపై ఒక వర్గం జరుపుతున్న దమర్జన్య చర్యలను పేర్కొన్నారు. ఉద్యమాన్ని బలపరుస్తూ సంతకాలుచేసిన వారి కుళాయిలను అధికారులు అవిచ్ఛిన్నపరచిన ఉదంతాలను వారు ముఖ్యమంత్రికి వివరించారు.

2వేలమంది నీటి కుళాయిలుగలవారు సంతకాలు చేసిన విజ్ఞాపన పత్రాలను కూడా ఈ ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రికి అందజేసింది. పట్టణంలో నల్లచెరువువద్ద పోవర్‌హౌస్ ట్యాంకు ప్రతిపాదనపట్ల ముఖ్యమంత్రి సముఖత్వంవెల్లడించి నట్లు తెలుస్తున్నది. ఈ విషయం తప్పక పరిశీలిస్తామని ముఖ్యమంత్రి గ్రహించినట్లు తెలుస్తున్నది.

పురపాలక సంఘం నీటి సరఫరాకు తగిన యత్నం చేయడం లేదని, రాజకీయ పత్రికలకులోనగు చున్నారని, కావున నీటి సరఫరా ఏర్పాట్లు ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు అప్పగించాలని లేదా మంచి నీటి సరఫరాకు కూడా విద్యుచ్ఛక్తి బోర్డు వంటి బోర్డును ఏర్పాటు చేయాలని ప్రతినిధి వర్గంవారు వివరించారు.

పెరుగుభత్యం పెంచకపోతే సహాయనిరాకరణ తప్పదు

ఉస్మానియా అధ్యాపకుల పునరుద్ఘాటన

హైదరాబాదు, ఏప్రిల్ 21 : రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సమంగా తమకు కూడా కరువుభత్యం యివ్వాలన్న తమ కోర్కెను విశ్వవిద్యాలయాధికారులు నిరాకరించే పక్షంలో, మే 1 నుంచి ప్రారంభమయ్యే పరీక్షల కార్యక్రమంలో పాల్గొనరాదన్న తమ నిర్ణయాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకుల సంఘం నేడు పునరుద్ఘాటించింది. పరీక్షలలో వాచర్లుగా పనిచేయడం, పేపర్లను దిద్దడం, టాబ్యులేషన్ వంటి పరీక్షలకు సంబంధించిన పనులలో సహకరించరాదని వీరు నిశ్చయించారు.

సహనం సహించాలని కొంతమంది సీనియర్ సభ్యులు సలహా ఇచ్చినప్పటికీ, పరీక్షా కార్యకలాపాలలోను, విశ్వవిద్యాలయ సర్టిఫికేట్ల పాలనలోను సహకరించరాదన్న నిర్ణయాన్ని సర్వసభ్య సమావేశం అత్యధికమోట్లు మెజారిటీతో పునరుద్ఘాటించింది. ఈ సమస్య పరిష్కారానికిగల అవకాశాల పరిశీలనకు ఒక ఉప సంఘాన్ని కూడ ఏర్పాటుచేశారు. ఈ సంఘం తన నివేదికను ఈనెల 28వ తేదీనాటికి సమర్పించ వలసిఉంది.

ఏప్రిల్ 14న అధ్యాపకులసంఘం సర్వసభ్యసమావేశంలో సహాయనిరాకరణ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం, విశ్వవిద్యాలయ సిండికేట్ అత్యవసర సమావేశాన్నిజరిపి, ఉపాధ్యాయుల కోర్కెను త్రోసిపుచ్చింది. పరీక్షలకు సంబంధించిన కార్యకలాపాలు ఉపాధ్యాయుల నిధులలో భాగమేనని సిండికేట్ అభిప్రాయపడింది. ఆ తర్వాత ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం సమావేశమై తన కోర్కెను మార్చింది. ఈ డి. ఎ. లో సగాన్ని పెంచి జీతాలుమంచి ఇవ్వాలనీ, తక్కినసగాన్ని ప్రావిడెంటుఫండ్‌లో కలపాలనీ కోరారు. నిధులు లేవన్న కారణంపై యీ కోర్కెను కూడా విశ్వవిద్యాలయ అధికారులు నిరాకరించారు.

విశ్వవిద్యాలయ ప్రతినిధి ఒకరు పి.టి.ఐ. విలేఖరితో మట్లాడుతూ, ఉపాధ్యాయుల సహాయ నిరాకరణ విషయం ఎలాఉన్నా, అనుకున్నరీతిగా పరీక్షల నిర్వహణకు అధికారులు తగు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. పరీక్షలను నిర్వహించడంలో తమ సహకారాన్ని ఇవ్వగలమని చెప్పుకోతగినంతమంది ఉపాధ్యాయులు తెలియజేశారనికూడా ఆయన చెప్పారు.

—o:o—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ నేటి ఉదయం యిక్కడనుంచి పెషావర్ బయలుదేరివెళ్లారు.

గ్రామాల్లో రోటరీ ఆదర్శాల ప్రచారం

విశాఖ సభలో శ్రీ బ్రహ్మయ్య సూచన

విశాఖపట్టణం, ఏప్రిల్ 21: రోటరీ సంస్థ శాన్ని ఇంతవరకు నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం చేయడం జరిగిందనీ, ఇప్పటికైనా గ్రామాలలో రోటరీ క్లబ్బులు ఏర్పాటుచేసి, గ్రామాలలో నివసిస్తున్న జన బాహుళ్యానికి దాని ప్రయోజనాలను లభింపజేయాలనీ, శాసన మండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్నసాయంత్రం ఇక్కడ రోటరీ క్లబ్ రజతోత్సవ సభలో ప్రసంగిస్తూ సూచించారు.

ఈ ఉత్సవకార్యక్రమానికి శ్రీ బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా వచ్చారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. వై. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

ఈ నెలలో జన్మదినోత్సవాలు జరుపుకుంటున్న క్లబ్బు మాజీ అధ్యక్షులు శ్రీయుతులు సీ. హనుమంతరావు, ఎ. ఎస్. గుప్తా గారలకు అభినందనలు తెలపడం జరిగింది. శ్రీ హనుమంతరావు రు 50 లు విరాళం సమర్పించారు. శ్రీ ఎ. ఎస్. గుప్తా తాను ఆరోజు వసూలు చేసిన రు. 280 లు అందజేశారు.

స్థానిక క్లబ్బు రజతోత్సవం, రోటరీక్లబ్బు స్థాపకులు పాల్ పి, హారిస్ శతజయంతి ఉత్సవంతో కలసి ఏర్పాట్లుగా ఏర్పాటు చేయబడింది. కర్నూల్ పి. కె. నాయర్ గత 25 సంవత్సరాలలో ప్రజలకు క్లబ్బుచేసిన బహుముఖ సేవను వివరించారు. క్లబ్బు నిర్వహించిన, శిశు ప్రదర్శనంలో బహుమతులు పొందిన బిడ్డలతల్లులకు ఆ బహుమతులను అందజేయడం జరిగింది. ఉదయం స్థానిక ప్రేమ సమాజానికి క్లబ్ వారు రు 3 వేల విలువచేసే పరుపులు, మంచాలు విరాళంగా ఇచ్చారు. క్లబ్ మాజీ అధ్యక్షులు శ్రీయుతులు పి. వి. రత్నం, పి. నరసింగరావు ఇంజనీరింగ్ విద్యార్థి కొకరికి స్కాలర్‌షిప్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నారు. గత 25 సంవత్సరాలుగా క్లబ్‌కు వారు చేస్తున్న సేవకు ప్రశంసా సూచనగా మొమెంటోలు బహూకరించబడినవి. ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి క్లబ్ చేస్తున్న వృత్తి సంబంధమైన సేవ, గూర్చి, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యా

(మిగతా 1 వ కాలంలో)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7, మ॥ 1_50, సా॥ 7; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1_30, సా॥ 6, రా॥ 9.]

బుధవారం, ఏప్రిల్ 24

హైదరాబాద్_ఎ
(405.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 శాంతా చక్రవర్తి: గాత్రం 7.45 సంకీర్తనలు 7.55 సూక్తిముక్తావళి 8.30 షేక్‌హుస్సేన్:క్లారినెట్.

మ: 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.25 ముఖ్యప్రకటనలు 6.30 వ్యాపారాయిక విషయాలు 7.15 తెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 కొన్ని అవుషధాలు: వాటి ప్రభావము 8.00 కవిసార్వభౌముడు 8.40 జాతీయ మొక్కటి చాలు 9.45 లలిత సంగీతం పి. వి. నిటల్ 10.00 శాంతాచక్రవర్తి: గాత్రం 10.40 జనగణమన.

హైదరాబాద్_బి
(383 మీ)

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్టం (322.6 మీటర్లు)

సా: 5.55 నుండి రా: 10.40 వరకు

మ:—2.00 చిత్రపటానికి 2.20 సుగం సంగీత్ 2.30 సుబద్ధసంగీత్ 2.50 సుగం సంగీత్.

రా: 7.30 మధురవర్తితం 8.30 సుగం సంగీత్ 8.45 జానపదగేయాలు 9.00 చిత్రపటానికి 9.30 ఉర్దూలో కార్యక్రమము 10.00 జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ:— 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్య సంగీతం 7.15 హైదరాబాద్‌వలె

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.15 వాద్యబృందము 6.30 ఆంధ్రప్రదేశ్ జానపద గేయాలు 6.45 మార్కెట్ ధరల సమీక్ష 7.15 పంట సీమలు 7.45 ఈనెలపాట 7.50 రాధ,జయలక్ష్మి 8.00కవిసార్వభౌముడు 8.30 చిత్రతరంగిణి 9.45 లలిత సంగీతం 10.00 డి. పాండురంగరాజు:గాత్రం 10.35 జనగణమన.

మద్రాసు_ఎ
(416.7 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 పాటాలై 8.15 రుక్మిణీరామచంద్రన్:గాత్రం 8.45 చిత్రగానం 9.15 ఆర్. వెంకట్రామన్: వయొలిన్ 9.45 వాద్య సంగీతంవీణ 10.00 టి. వి. కుప్పస్వామి: గాత్రం 10.30 మధురగీతం

మ:—11.55 ప్రాంతీయ వార్తలు 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 టి. వి. కుప్పస్వామి:గాత్రం 1.00 పెన్నులగం 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం.

సా:—5.30 సంగీతపాటము 5.45 మెల్లిపై 6.15 వాణిజ్య వార్తలు 6.30 వాద్య సంగీతం: క్లారినెట్ 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయ దారులకు 8.15 జానపదగేయాలు 9.30 ఆర్. వెంకట్రామన్: వయొలిన్ 10.00 చిత్రగానం 10.30 గీత మాలిక 11.00 జనగణమన.

రాష్ట్రాల్లో ఒకే రేటు అమ్మకంపన్నులు

కేంద్రమంత్రి చెన్నారెడ్డి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 :

రాష్ట్రాలన్నింటిలో అమ్మకం పన్నులు, ఎక్సయిజు సుంకాలు ఒకే రేటుతోవుండేలాబట్టు చేయవలసిన అవసరాన్ని కేంద్ర ఉక్కు,గనుల శాఖామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడిచ్చట నొక్కి వక్కాణించారు.

అఖిల భారత ఇనుము ఉక్కు విల్వదారుల ఫెడరేషను వార్షిక సమావేశంలో డాక్టర్ రెడ్డి ప్రసంగిస్తూ జాతీయ ఆర్థిక వ్యవస్థ శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్రాలలో అమలులో వున్న ఇప్పటిరేటుల్లోనివ్యత్యాసాలను గురించి చర్చలు కొనసాగించి వానిని తొలగించవలసిన అవసరం ఎంతైనా వున్నదన్నారు.

దేశంలోఒక్కొక్కవర్తకుడు సంబంధించిన విభిన్న వ్యాపార వర్గాలన్నీ కలిసి ఒక్కొక్క సంస్థగా రూపొందడ వల్ల కూడా జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఎంతైనా మేలు చేకూరగలదని వివరించారు.

వాడకం వస్తువు ఏదైనా ఎక్కడైనా, ఎప్పుడైనా, స్వేచ్ఛగా లభించే విధంగా సరుకుల పంపిణీ విధానాన్ని మెరుగు పరుచుకొనవలసిన బాధ్యత వర్తక వాణిజ్య వర్గాల మీద కలదని కూడా మంత్రి హెచ్చరించారు.

తెలంగాణా పట్వారీ సంఘం అధ్యక్షునిపై దుండగులు

ఖమ్మం, ఏప్రిల్ 21: తెలంగాణాగ్రామ పట్వారీల సంఘం అధ్యక్షుడు శ్రీ కందిబండ రంగారావు యింట్లోకి నిన్న ఉదయం కొందరు వ్యక్తులు జొరబడి ఆయనను కొట్టారు. పూసుపాడు గ్రామంలోని ఆయన నివాసంలో యిది జరిగింది.

గ్రామస్థులు ఆయనను దాడి జరిపినవారి బారినుంచి రక్షించారు గాని అప్పటికే ఆయన తీవ్రంగా గాయపడడంవల్ల ఖమ్మంలోని పౌర ఆసుపత్రిలో ఆయనను చేర్చారు.

తూర్పు నదుల అభివృద్ధిపై భారత్, పాకిస్తాన్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : భారత ఉపఖండంలో తూర్పుప్రాంతం నదుల అభివృద్ధి విషయమై "సహకార దృక్పథాన్ని" సాధించే ఉద్దేశంతో భారత్, పాకిస్తాన్‌లు మే 13 వ తేదీన న్యూఢిల్లీలో చర్చలు ప్రారంభించనున్నాయి.

నిపుణులస్థాయిలో జరిగే ఈ చర్చలు యిదివరలో నాలుగుసార్లు జరిగాయి. అవి 1962 జూన్‌లో మొదటిదఫా చర్చలు జరిగాయి. 1965 లో భారత్—పాకిస్తాన్ పోరాటం సంభవించేవరకు పాంకేతికభేగట్టా మార్పిడి జరిగింది.

చర్చలను పునఃప్రారంభించడానికి పాకిస్తాన్ అసాధారణమైన ఆసక్తిని కనబరుస్తోంది. తూర్పుప్రాంతం నదీజలాల పంపిణీ సమస్యను అది ప్రస్తావించదలచు కొన్నది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : అఖిల భారత వార్తాపత్రికల ఉద్యోగుల సమస్యా కార్యదర్శి వర్గం విస్తృత అత్యవసర సమావేశం జరిపి, ఏప్రిల్ 23 నుంచి ప్రారంభించదలచిన నిరవధికసమ్మెను నాయిదావేయరాదని నిర్ణయించింది.



బ్రూక్ బాండ్ ఇండియా లిమిటెడ్ వారిచే బాగలూరులో తయారు చేయబడినది